# ఆర్ టి సి బస్సు ఎక్కబోయి




**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 3:**
ఆర్ టి సి బస్సు ఎక్కబోయి ఓ వ్యక్తి ప్రమాదానికి గురైన సంఘటన బండి ఆత్మకూరు బస్టాండ్ లో మంగళవారం నాడు జరిగింది. స్థానికుడైన నాగలూటి బాలయ్య అనేవ్యక్తి భార్యా సమేతంగా అమ్మవారి దర్శనం కొరకు గడివేముల కు వెళ్లేందుకు బస్టాండ్ లో వేచిచూస్తున్నాడు.ఆత్మకూరు డిపో నుండి బస్సు బండిఆత్మకూరుకు రాగానే ముందు భార్య బస్సు ఎక్కింది.తర్వాత బాలయ్య బస్సు ఎక్కుతుండగానే డ్రైవర్ ఇది గమనించకుండా బస్సును ముందుకు కదలించాడు.బస్సు వెనక వున్న కండక్టర్ కూడా ఈ విషయాన్ని గమనించ లేదు.దీంతో బాలయ్య బస్సులోనుండి కింద పడ్డాడు.బస్సు వెనక టైరు ఎడమ కాలిపై ఎక్కడంతో కాలు నుజ్జుగా అయిపోయి ఎముక బయటకు వచ్చింది.దీనితో భాధితుడిని వెంటనే చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అరెస్టులను నిరసిస్తూ నిరసన




**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 3:**
శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడి మహిళల అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎదుట సి ఐ టి యు మండల కమిటీ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.శాంతి యుతంగా విజయవాడ లో మహా ధర్నాలో పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేశారని,న్యాయమైన కోర్కెలను పరిష్కరించకుండా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.దీన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ నందు నిరసన వ్యక్తం చేసి ఎస్ ఐ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి నాయకులు వసంతమ్మ,ఆనందమ్మ,శ్యామలమ్మ, సిఐటియు నాయకులు రత్నమయ్య,రాజు,డేవిడ్ లు మాట్లాడుతూ ఏళ్ళతరబడి అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు 45రోజుల పాటు అంగన్వాడీలు సమ్మె చేసిన సందర్భంలో,మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వావాడిల సమస్యలను పరిష్కరిస్తామని,వేతనాలు పెంచుతామని గతంలో హామీ ఇచ్చారని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా,సమస్యలు పరిష్కరించకపోగా,అనేక సమస్యలు పరిష్కరించామని తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నారని నాయకులు విచారం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరు సేవా గుణంతో మెలగాలి

**--ఎదుటివారిని ప్రేమించాలి**
**--తనకు తోచిన సహాయం అందించాలి**
**--సేవా సామాజిక కార్యకర్త నింగారెడ్డి**




**ఆదోని రూరల్ పల్లె వెలుగు**
సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణం జీవించాలని సేవా సామాజిక కార్యకర్త నింగారెడ్డి అన్నారు. మంగళవారం తన కుమార్తె శివమ్మ జన్మదినం సందర్భంగా స్థానిక జీవనజ్యోతి అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తోటి వ్యక్తులను ప్రేమించవలెనని, వారికి తోచిన సహాయం చేసే విధంగా ప్రతి ఒక్కరు ఉండాలని అన్నారు. తన కుమార్తె జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేసి అందులో భాగంగా అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించామని తెలిపారు. అలాగే తమ కుమార్తెకు మీలాంటి పెద్దల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం

**మార్చి 1 నుండి 15 వరకు 'గడపగడపకు సిపిఐ' కార్యక్రమం.**
**నంద్యాల జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ కి వీరి వీరి గా విరాళాలు ఇచ్చి ఆదరించండి.**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.**
**కే.రామాంజనేయులు పిలుపు.**
**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**






దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ, వంద ఏళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేక రాజకీయ పార్టీలు కాలగర్భంలో కలిసిపోయినా, సిపిఐ మాత్రం ప్రజల అండదండలతో నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉందన్నారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు మార్చి 1 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా 'గడపగడపకు సిపిఐ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పర్యటనలో ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు పార్టీ నిధుల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కర్నూలు, నంద్యాల జిల్లాల రైతులకు వరప్రదాయిని అయిన అలగనూరు రిజర్వాయర్ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తయితే కేసీ కెనాల్ ఆయకట్టుతో పాటు బనగానపల్లె, మైదుకూరు నియోజకవర్గాల్లోని 92 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, అలాగే వేదవతి ప్రాజెక్టుతో కలిపి పశ్చిమ ప్రాంతాలైన డోన్, పత్తికొండ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని వారు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలంతో పాటు, ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నంద్యాల పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో సుమారు 3 వేల మందితో దరఖాస్తులు ఇప్పించినా ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు. అదేవిధంగా 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయల పథకం అమలుపై స్పష్టత లేదన్నారు. రాష్ట్రంలో మైనర్ బాలికలు, మహిళలు, వృద్ధులపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను చర్చించకుండా, లడ్డూ అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను పక్కదారి పట్టించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల వాగ్దానాల అమలు కోసం మార్చి 24 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, పట్టణ సహాయ కార్యదర్శి జి. లక్ష్మీదేవి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ రియాజ్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, సిపిఐ పట్టణ సమితి సభ్యులు ఏ. ధనుంజయుడు, వెంకటరమణారెడ్డి, దానం, నాగార్జున, చాంద్ బాషా, శంకర్, ఏడుకొండలు, ఆర్ శ్రీనివాసులు, పద్మావతి, సరోజమ్మ, రమిజాబి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




ఈరోజు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో టేక్కె మార్కెట్ యార్డ్ నుండి పద్మావతి నగర్ ఆర్చి దగ్గరికి వచ్చి అక్కడ రాస్తారోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కే.ఎం. డి. గౌస్, పి వెంకట లింగం, నంద్యాల ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు రమణమ్మ, సునీత, సీఐటీయూ సీనియర్ నాయకులు తోట మద్దులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు వారి న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని 42 రోజులు దీక్షలు చేస్తుంటే దీక్షల దగ్గరికి ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి అందరూ వచ్చి మన ప్రభుత్వము వచ్చిన తర్వాత మీ న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయమని ఫిబ్రవరి 23 నుండి 27 వరకు రిలే నిరాహార దీక్షలు చేసి మార్చి 2న చలో విజయవాడ కు వెళ్లడం జరిగింది. అక్కడ అంగన్వాడీలు ధర్నా చౌక్ లో నిరాహార దీక్షలు చేస్తుంటే మూడవ తేదీ తెల్లవారుజామున అందరు నిద్రిస్తున్న సమయంలో నాలుగు గంటలకు పోలీసు బలగాలతో వచ్చి అంగన్వాడి వర్కర్లను నాయకులను అరెస్టు చేసి వారిని మినీ బస్సులలో ఎక్కించి రోడ్ల వెంట తిప్పుతూ విజయవాడకు 30 కిలోమీటర్లు తీసుకొని వెళ్లడం జరిగింది వెంటనే విడుదల చేయాలని, అంగన్వాడీ వర్కర్ల జీతాలు పెంపుదల చేయాలని,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని బియ్యము, కందిబేడలు, ఆయిలు, నాణ్యమైన సరుకులు ఇవ్వాలని ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని వీటన్నింటినీ వెంటనే అమలు చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు నాగరాణి, లక్ష్మీ కొండమ్మ, సిఐటియు నాయకులు పాణ్యం భాస్కర్,వి .వి. సుబ్బారావు జైలాన్ లతో 200 మంది అంగన్వాడి వర్కర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# మార్చి 9న డోన్‌కు ముఖ్యమంత్రి రాక: ఏర్పాట్లపై ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి సమీక్ష




**పల్లె వెలుగు -డోన్**
ఈ నెల 9వ తేదీన గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు డోన్ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తబుర్జులో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ డోన్ మండలంలోని కొత్తబుర్జు గ్రామంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా నూతన పట్టాదారులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, అధికారులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్యే అధికారులకు మరియు నాయకులకు పలు కీలక సూచనలు చేశారు.మండల మరియు పట్టణ స్థాయి నాయకులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలి. సభకు వచ్చే ప్రజలకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులలో ఎటువంటి లోటు రాకుండా చూడాలి. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రవాణా మార్గాలను, పోలీసు యంత్రాంగంతో కలిసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలి. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా వేదికను సిద్ధం చేయాలి. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతంగా ఉండేలా,ఈ కార్యక్రమం ఒక పండుగలా సాగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, ఫణి రాజ్,అర్జున్ రెడ్డి,హరికిషన్, కేసన్న గౌడ్,ఖాజాపీర్,లక్ష్మి నారాయణ,అంకిరెడ్డి,కొంగణపల్లె మధు,దస్తగిరి,శ్రీనివాసులు నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 9న డోన్‌కు ముఖ్యమంత్రి రాక: ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





**పల్లె వెలుగు -డోన్**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీన డోన్ మండలంలోని కొత్తబుర్జు గ్రామంలో పర్యటన లో భాగంగా నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరుకానున్న నేపథ్యంలో, సభ స్థలం హెలిప్యాడ్ ఏర్పాట్లను డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కోట్ల రాఘవేందర్ రెడ్డి, ఆర్డీవో నరసింహులు డీఎస్పీ శ్రీనివాసులుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తబుర్జులో సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ కోసం ఎంపిక చేసిన స్థలం, వీవీఐపీల రూట్ మ్యాప్, పార్కింగ్ వసతులు మరియు భద్రతా అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనకు భారీగా రైతులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నూతన పాస్ పుస్తకాల పంపిణీ రైతులకు ఎంతో ఊరటనిచ్చే అంశం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీరు, మజ్జిగ పంపిణీ ఏర్పాట్లు ఉండాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా డీఎస్పీకి తగిన సూచనలు చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ లు రాకేష్,ఇంతియాజ్, వలసల రామకృష్ణ,అర్జున్ రెడ్డి,లక్ష్మీనారాయణ, ఆర్ అండ్ బి అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తాగునీటి పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**సామాగ్రి అందిస్తే డ్రైనేజీల్లో పైప్‌లైన్ల తొలగింపు**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

నగరంలో డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్, అమినిటీస్ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, డ్రైనేజీ కాలువల్లో కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ప్రతి అమినిటీస్ కార్యదర్శి క్షేత్రస్థాయిలో వెళ్లి అతిసారం ప్రబలకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో నగరపాలక సంస్థకు చెందిన పైప్‌లైన్ల మార్పుకు అవసరమైన ప్రతిపాదనలను వీలైనంత త్వరగా రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన పైప్‌లైన్‌ల నుండి గృహాలకు ప్రజలు ఏర్పాటు చేసుకున్న కనెక్షన్ పైప్‌లు డ్రైనేజీ కాలువల్లో ఉన్నట్లయితే, వాటి మార్పు అవసరాన్ని సంబంధిత యజమానులకు తెలియజేయాలని సూచించారు. వారి అంగీకారంతో యజమానులు మార్పుకు అవసరమైన సామాగ్రి అందిస్తే, మున్సిపల్ సిబ్బంది వెంటనే మార్పు పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండకుండా చూడడం అత్యంత అవసరమని తెలిపారు. కలుషిత నీటి వల్ల అతిసారం వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా ఈ పనులు పూర్తికావని, ప్రతి ఇంటి యజమాని బాధ్యతగా స్పందించి, స్థానిక సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శిని సంప్రదించాలని, డ్రైనేజీ కాలువల్లో తాగునీటి కనెక్షన్ పైప్‌లైన్ల మార్పునకు అవసరమైన సామాగ్రి అందించాలని కమిషనర్ కోరారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఎస్‌ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రగతి సాధ్యం

**కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**

**మార్చి 31 వరకు ప్రతి రోజూ పన్ను వసూళ్లు**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రగతి సాధ్యమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. మంగళవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెలవు దినమైన ఆదివారం, పండుగల దినాల్లో సైతం నగర ప్రజలు తమ ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల చెల్లించవచ్చని తెలిపారు. వచ్చే నెలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మార్చి 31 వరకు నగరపాలక కార్యాలయంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను సెలవు రోజుల్లో సైతం పన్నులు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మి నగర్, జెఎన్‌ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని, యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని సూచించారు. ఆన్‌లైన్ సేవా కేంద్రాల ద్వారా సౌకర్యవంతంగా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీశైలం నియోజకవరర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**పల్లె వెలుగు బండి ఆత్మకూరు.**

శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం మజరా బరకల కాలనీ నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో వారి కుమారుడు తాటికొండ మహేష్ బాబు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడిని మనసారా కోరుకుంటూ నిండు నూరేళ్ల ఆయుస్సు ఆయనకు ఆ దేవుడు ప్రసాదించాలని ఆయన అన్నారు. వారి పుట్టినరోజు సందర్భంగా కాలనీ వాసులు అందరూ కలిసి కేక్ కట్ చేసి ఘనంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు తిమ్మసారి నాగేశ్వరావు, విజయ్ కాంత్, సద్దాం హుస్సేన్,కోడిగంటి రామన్న,సుంకన్న తదితర టీడీపీ నాయకులు మరియు యువత, చిన్న పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి పెద్దపీట: కేసీ కెనాల్ చైర్మన్





**మహానంది, పల్లె వెలుగు**

కూటమి ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని నంద్యాల కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు శశికళ కొండారెడ్డి ఆధ్వర్యంలో దీపం పథకం కింద ఉచిత గ్యాస్, పొయ్యిలను పంపిణీ చేశారు. అనంతరం కేకు కట్ చేసి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళిశ్వర్ రెడ్డి, మండల యూనిట్ ఇన్చార్జి భాష్యం రాముడు గౌడ్, టిడిపి నాయకులు ఉల్లి మధు,పాశం శ్రీనివాసులు, హరి ప్రసాద్ రెడ్డి, గుద్దేటి నాగరాజు,గంగిశెట్టి మల్లికార్జున, రమాదేవి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పరమటూరు లో సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం





**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 3:**

బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పరమటూరు గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మించే పనులకు శ్రీకారం చుట్టారు. సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు గాను శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర రెడ్డి జాతీయ ఉపాధి హామీ పనుల క్రింద 20లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు.గ్రామంలోని సచివాలయం నుండి సుంకులమ్మ గుడి వరకు 300మీటర్ల దూరం వరకు ఈ సిమెంట్ రోడ్డును నిర్మించానున్నారు.పరమటూరు నుండి పెసరవాయి ప్రాంతం లో ఉన్న ఈ రోడ్డు గతంలో దారుణంగా ఉండేదని అప్పట్లో ఈ రోడ్డును రేగటి వంశ్యస్తులే మెటల్ రోడ్డుగా మార్చారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ సిమెంట్ రోడ్డు పనులను తెలుగుదేశం యువనాయకుడు,ఎత్తిపోతల నీటి కమిటీ చైర్మన్ అయిన రేగటి రాజశేఖర రెడ్డికి ఏమ్ఎల్ ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అప్పగించారు.ఈ రోడ్డు నిర్మించేందుకు గాను ముందుగా గ్రామంలోని సుంకులమ్మ గుడివద్ద పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్డు పనులను ప్రారభించారు.ఈ కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి తో పాటు జనసేన పార్టీ మండల ఇంచార్జ్ సురేష్,పరమేశ్వర రెడ్డి,శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ,మద్దిలేటీ,వెంకటేశ్వర్లు తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్ దాడిలో యువకుడు దిలీప్ మృతి పోలీసుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**కాసినాయన మార్చి 3 (పల్లె వెలుగు)**

కాశినాయన మండలం గంగన్నపల్లె హరిజవాడకు చెందిన కందుల దిలీప్ (24)పై గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయపడిన దిలీప్ చికిత్స పొందుతూ మృతి చెందాడు.నిందితులను ఇప్పటికీ గుర్తించకపోవడం, అరెస్టులు జరగకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దిలీప్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి బంధువులు, గ్రామస్తులు ఈరోజు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డెక్కారు.ఈ ఆందోళనతో వాహనాల రాకపోకలు నిలిచిపోయి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దిలీప్ మృతి కేసులో వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

# రమణీయం చెన్నసోమేశ్వర స్వామి రధోత్సవం



**సి బెళగల్ పల్లెవెలుగ మార్చి3**

శ్రీ చిన్న సోమేశ్వర స్వామి ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం బెలగల్ మండలం పాలకల్ గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ చెన్నసోమేశ్వర స్వామి రధోత్సవం మంగళవారం తెల్లవారుజామున కనులపండువగాసాగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్థ రాత్రి తర్వాత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవనిర్వాహకులు భక్తి శ్రద్దలతో, మేళతాళాలతో తెల్లవారుజాము స్వామి రథోత్సవం భారీజనసందోహం స్వామివారి మహా రథోత్సవం వైభవంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు దాతల సహాయంతో ఆలయ ధర్మకర్త పద్మనాభరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఆనందోత్సాహాల నడుమ ఎమ్మెల్యే బుడ్డా జన్మదిన వేడుకలు



**మహానంది, పల్లె వెలుగు**

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహానంది మండలంలో మండల కూటమి నేతలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. మంగళవారం మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, కేకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, తెదేపా మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, టిడిపి నేతలు భాష్యం రాముడు గౌడ్, గంగవరపు శశికళ కొండారెడ్డి, పాశం శ్రీనివాసులు, రవి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నారపురెడ్డి కుంటలో బుడ్డా జన్మదిన వేడుకలు

**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 3:**



బండిఆత్మకూరు మండల పరిధి లోని నారపురెడ్డి కుంట చెంచు గూడెంలో శ్రీశైలం ఏమ్ ఎల్ ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి,తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి,నీటిసంఘం అధ్యక్షుడు పాలశంకర్ ఆధ్వర్యంలో గిరిజనులు బుడ్డా రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.డప్పు వాయిద్యాలు వాయిస్తూ జై బుడ్డా జై బుడ్డా అంటూ గిరిజన మహిళలు సైతం చిందులు వేస్తూ బుడ్డా పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం భారీ కేకును తెప్పించి కేకు కోసి సంబరం జరుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజనులతో పాటు,తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్దండలో ఘనంగా హోలీ సంబరాలు



**వెల్దండ మార్చి 03 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండలం వ్యాప్తంగా హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని , కొందరు సహజసిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగు పూలతో తయారుచేసిన రంగులను చల్లుకున్నారు. ఈ వేడుకల్లో జంగిలి యాదగిరి, గోరేటి భరత్, మహేందర్, చిన్న ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా డి సి సి చైర్మెన్

**దిలీప్ హత్యపై స్పందించిన మంచురి సూర్యనారాయణ రెడ్డి తక్షణ ఆర్థిక సాయం**

**కాశినయన, మార్చి 3 (పల్లె వెలుగు)**



కడప జిల్లా శ్రీ అవధూత కాశీనాయన మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు దిలీప్ అత్యంత కిరాతక హత్యకు గురైన ఘటన ప్రతి మనిషి మనసును కలచివేసింది. అమాయక యువకుడిపై పెట్రోల్ పోసి దహనం చేయడం మానవత్వానికి మచ్చగా మారింది. ఇది కేవలం ఒక కుటుంబానికి జరిగిన విషాదం మాత్రమే కాకుండాడ సమాజానికే జరిగిన అవమానకర ఘటనగా మారింది.ఈ దారుణ ఘటనపై కడప డి సి సి బ్యాంక్ చైర్మెన్ మంచురి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం శ్రీ అవధూత కాశీనాయన మండలంలోని గంగనపల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కొడుకుని కోల్పోయిన ఆ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతమని ఆయన పేర్కొన్నారు. వారి కన్నీళ్లను చూసిన ప్రతివారూ కలత చెందకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఈ కష్టసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తూ, తన వంతుగా తక్షణ సహాయంగా రూ.50,000 ఆర్థిక సాయం అందజేశారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండాడ బాధిత కుటుంబానికి “మేమున్నాం” అనే భరోసాకు చిహ్నమని అన్నారు.ఈ అమానుష ఘటనకు పాల్పడిన దుర్మార్గులను వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా అత్యంత కఠినమైన శిక్ష విధించాలని పోలీసులను ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. నిందితులు ఎంతటి ప్రభావం ఉన్నవారైనా సరే చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు విశ్రమించేది లేదని తెలిపారు.మన కూటమి ప్రభుత్వం దళితుల రక్షణకు కట్టుబడి ఉందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు ఆర్థిక సహాయం, న్యాయ సహాయం, భద్రత త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. సమాజంలో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ యువనాయకులు చెరుకూరి రవికుమార్, డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, అరవ శ్రీనివాసులు, భిరం జయరామిరెడ్డి, బాలిరెడ్డి, ప్రహల్లదరెడ్డి, వెంకటరెడ్డి, రమణారెడ్డి, మొగల్ రహమతుల్లా, రామయ్య, శంకర్ రెడ్డి, సిద్ధారెడ్డి, క్రిష్టారెడ్డి, సుబ్బారాయుడు యాదవ్, కరుణాకర్, సమరసింహారెడ్డి, వివరమిరెడ్డి, షేక్ రఫీ, సురేంద్ర, పగిడి సందీప్, మిట్ట వంశీ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన











**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

మార్చి 8న జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.పోలీసుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కర్నూలు ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా మహిళా పోలీసు సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ...మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళా సాధికారతలో ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని, మహిళలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు.జిల్లా పోలీసు శాఖ పోలీసుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందన్నారు. 185 మంది కి రక్తపోటు, షుగర్, ఈసిజి, టుడిఈకో, పిఎఫ్ టి , బి ఎమ్ డి వంటి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం వైద్యుల బృందాన్ని కర్నూలు ఎస్పీ అభినందించి, శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు మంజునాథ్, రఘునందిని, సువర్ణ, సింధూర, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, మహిళా పీఎస్ సీఐ రామయ్యనాయుడు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేర నివారణ లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్






**రోడ్డు ప్రమాదాల నివారణ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

జిల్లావ్యాప్తంగా విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో ముఖ్యమైన కూడలిలో, రద్దీ ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో వాహనాల తనిఖీలు నిర్వహించడంతో పాటు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనదారులు స్వీయ క్రమశిక్షణతో రహదారి నియమాలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు కొంతవరకు నివారించవచ్చునన్నారు. మోటార్ సైకిల్ పై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు వారి ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని, ఇది చట్టరీత్యా నేరమని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్ ,ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంకెన్ డ్రైవ్) వంటి నిబంధనలు ఉల్లంఘించరాదు. రోడ్డు భద్రత నియమాలు కేవలం జరిమానాల కోసం కాదని, మీ కుటుంబ సభ్యుల కోసం మీరు సురక్షితంగా మీ గమ్యస్థానాలు చేరుకునేలా చేయడమేనని పోలీసులు గుర్తు చేస్తున్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలపై ఉద్యమ హెచ్చరిక

**పీఆర్సీ, డీఏ, లీవ్ ఎన్‌కాష్‌మెంట్ తక్షణ చెల్లింపు డిమాండ్**

**రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**బకాయిలు చెల్లించకపోతే భారీ ఉద్యమానికి సిద్ధమని హెచ్చరిక**

**ఎంపీ ఈటల రాజేందర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం వృద్ధులు, ఉద్యోగులు రోడ్లపైకి రావాల్సి రావడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. పీఆర్సీ 2020 బకాయిలను వెంటనే చెల్లించాలని, డీఏ బకాయిలను వాయిదాలుగా కాకుండా ఏకమొత్తంగా ఇవ్వాలని, లీవ్ ఎన్‌కాష్‌మెంట్‌ను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. జీపీఎఫ్, జీఐఎస్ నిధులను వడ్డీతో సహా చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో జెండాలతో సంబంధం లేకుండా అందరూ కలిసి పోరాడినట్లే, ఈ రోజు కూడా పార్టీ జెండాలు పక్కన పెట్టి ఉద్యోగుల కోసం ఒక్కటిగా నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, మాటలు గొప్పగా ఉన్నా అమలు మాత్రం కనిపించడం లేదన్నారు. ఆర్థిక శాఖలో నిర్ణయాలు పైస్థాయిలోనే నిలిచిపోతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో అదనపు ఖర్చులపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూముల విక్రయాలు, ఆర్థిక వనరుల వినియోగంపై పారదర్శకత అవసరమన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను సంఘటితం చేసి పోరాటానికి సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి ఇదొక హెచ్చరిక మాత్రమేనని, బకాయిల చెల్లింపులో తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అందరూ కలిసి పోరాడినట్లే, ఈ రోజు కూడా పార్టీ జెండాలు పక్కన పెట్టి ఉద్యోగుల కోసం ఒక్కటిగా నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, మాటలు గొప్పగా ఉన్నా అమలు మాత్రం కనిపించడం లేదన్నారు. ఆర్థిక శాఖలో నిర్ణయాలు పైస్థాయిలోనే నిలిచిపోతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో అదనపు ఖర్చులపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూముల విక్రయాలు, ఆర్థిక వనరుల వినియోగంపై పారదర్శకత అవసరమన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ మోర్చాల రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి సీనియర్ నాయకులు, జిల్లా అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కోర్టులో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్






**కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

జిల్లా కేంద్రంలోని కోర్టులతో పాటు , జిల్లాలోని అన్ని కోర్టు ఆవరణాల్లో పోలీసు అధికారులు భద్రత ఏర్పాట్లను పరిశీలించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. (ఎస్పీ ఆదేశాలతో కోర్టు ప్రాంగణాలలో భద్రత పరంగా సిసి కెమెరాల ఏర్పాటు, పర్మనెంట్ సెక్యూరిటీ యూనిట్లు, సెక్యూరిటీ రూమ్స్ , గస్తీ విధులు , ప్రవేశ , నిష్క్రమణ గేట్ లు, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాట్ల పై పోలీసు అధికారులు ఆరా తీశారు. ఈ సంధర్భంగా మంగళవారం ఫోక్సో జడ్జీ రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ , హోంగార్డు డిఎస్పీ ప్రసాద్ స్వయంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా కోర్టు ప్రాంగణంలోని నిఘా వ్యవస్థ , సీసీ కెమెరాల పని తీరును , ప్రవేశనిష్క్రమణ మార్గాలను , పార్కింగ్ ప్రదేశాల వంటి అంశాలను సమీక్షించారు. కోర్టు విచారణకు హాజరయ్యే ఖైదీల భద్రత ఏర్పాట్ల పై అవసరమైన సూచనలు తెలియజేశారు. కోర్టు ప్రాంగణంలో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు ఎఎ సుధాకర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, కోర్టుమానిటరింగ్ సిఐ రామయ్యనాయుడు, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఉన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు






**విజయవాడలో అంగన్వాడీలను అక్రమ అరెస్టులను ఖండించాలి.**

**కూటమి ప్రభుత్వం వేతనాలు వెంటనే పెంచాలి సిఐటియు**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు అంగనవాడి యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ గ్రౌండ్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీగా బీమా సర్కిల్ దగ్గర రాస్తారోకో నిర్వహించి అనంతరం టూ టౌన్ సిఐ అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటమ్మ, రిజ్వాన సర్వోజమ్మ . సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ గోపాల్ జె.రామాంజనేయులు, తిప్పన్నా వీరారెడ్డి వీరు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం తెలంగాణ కంటే అదనంగావేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందని రెండు సంవత్సరాలు కావస్తున్న అనేకసార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోవడంతో మార్చి రెండవ తేదీ చలో విజయవాడ మహాధర్నా అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగిందని, ఈ ధర్నాలో సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడం చాలా దారుణమని అన్నారు. కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంగనవాడిలకు కనీస వేతనం నెల 26 వేల రూ పెంచాలని.




సంక్షేమ పథకాల అమలు చేయాలని, ఈపీఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని అదనపు ప్రభుత్వ యాపులను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్లు. రిజ్వానా, లలిత, కరుణ ,విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## నితిన్ నబిన్ కి హృదయపూర్వక అభినందనలు బద్వేల్ ఏ.ఎం.సి చైర్మన్ సుప్రజ

**బద్వేల్, మార్చి 3( పల్లె వెలుగు)**



రాజ్యసభకు నామినేట్ అయిన నితిన్ నబిన్ జీకి బద్వేల్ ఏ.ఎం.సి చైర్మన్ సుప్రజ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది గర్వకారణమైన క్షణం మాత్రమే కాకుండా, దేశ సేవకు సంబంధించిన ఒక ముఖ్యమైన బాధ్యతగా ఆయన అభివర్ణించారు. వారి పార్లమెంటరీ ప్రయాణంలో గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ దార్శనిక నాయకత్వంలో, నితిన్ నబిన్ జీఅంకితభావం, నిబద్ధతతో దేశానికి సేవ చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి, ప్రజాసేవలో ఆయన పాత్ర మరింత బలోపేతం కావాలని, రాజ్యసభలో ప్రజల గళాన్ని బలంగా వినిపిస్తారని సుప్రజ పేర్కొన్నారు.?

## రోడ్డు ప్రమాద కుటుంబానికి ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆర్థిక చేయూత

**బాధిత కుటుంబానికి అండగా గోలి శ్రీనివాస్ రెడ్డి**



**వెల్దండ మార్చి 04 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**

వెల్దండ మండలం శ్రీశైలం – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎన్నమ్స్ హాస్పిటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒంటి గుడిసె తండాకు చెందిన వద్యావత్ గణేష్ సోమవారం మృతి చెందారు. ఈ విషాద ఘటనపై సమాచారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేలు, అలాగే టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు నాగులు నాయక్ రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తంగా వారి కుటుంబానికి రూ. 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని పిల్లల చదువుల విషయంలో ఎలాంటి అవసరం వచ్చిన తాము సహాయం చేస్తామని గోలి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, సర్పంచ్ మౌనిక లచ్చిరామ్ నాయక్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ఆనంద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.?

## రాబోవు రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదు

**కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎండగడతాం**

**ప్రతి వైకాపా కార్యకర్తకు అండగా ఉంటాం**

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**



**ఆదోని (పల్లె వెలుగు):**

కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతి నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటుందని, వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దౌర్జన్యాలు అధికమయ్యామని ప్రజలపై యువతపై మీ దౌర్జన్యాలు ఆపాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు, 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వడ్డీతో సహా మీ మూల్యం తీర్చుకుంటామని ఆయన పరోక్షంగా కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఏది ఏమైనా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులకు యువతకు అండగా ఉంటామని ఆయన తెలియజేశారు, రోజురోజుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు అధికమయ్యాయని, ఈ దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలంటే యువత రాజకీయాల్లోకి అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఆయన యువతకు పిలుపునిచ్చారు, ప్రజలకు సేవ చేయాలంటే కూటమి ప్రభుత్వం అనుమతి కావాలా అని ప్రశ్నించారు, కూటమి ప్రభుత్వానికి ప్రజలే స్వచ్ఛందంగా బుద్ధి చెప్పే రోజులు త్వరలో రానున్నాయని వైకాపా నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించారు.

# ముక్కరమ్మకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 3**

ప్రభుత్వం చట్టబద్ధంగా కేటాయించిన రెండు సెంట్ల స్థలంలో నిర్మించుకున్న పూరి గుడిసెను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని తన స్థలం తిరిగి ఇప్పించగలరని కోరుతూ బాధితురాలు ముక్కరమ్మ గతంలో బుట్టా శివ నీలకంఠ ని ఆశ్రయించి వినతి పత్రం అందజేశారు. ఆ రోజు ప్రారంభమైన న్యాయపోరాటం ఇప్పటికీ కొనసాగుతోంది. మాపై బెదిరింపులు, తప్పుడు కేసులు పెట్టినా మేము వెనక్కి తగ్గము. మాకు న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ మరియు చట్టాలపై సంపూర్ణ నమ్మకం ఉంది. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు మా పోరాటం ఆగదు. రేపు ఉదయం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయం ఎమ్మిగనూరు వద్ద గతంలో ఇచ్చిన అర్జీపై తీసుకున్న నిర్ణయాల గురించి తాసిల్దార్ ని కలిసి చర్చిస్తాము. న్యాయం జరిగితే ధర్నాను విరమిస్తాము; లేకపోతే చట్టబద్ధంగానే పోరాటం కొనసాగిస్తాము.ద

# బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పద్మావతికి ఘన సన్మానం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మర్చి 3**



బిజెపి పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షురాలుగా పద్మావతి ఎన్నికైన సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఈ రోజు బిజెపి పార్టీ నందవరం నాయకులు గురురాజ్ దేశాయ్ , పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ దయ సాగర్ మరియు మహిళా నాయకురాలు మాధవి లత , బీజేపీ కర్నూల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పద్మావతి కి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. సన్మానించిన అందరికీ పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, బీజేపీ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు బిఎన్ఎల్. నారాయణ , మండల ఉపాధ్యక్షుడు కురువ బడే సాబ్ ,ఎమ్మిగనూరు పట్టణ ప్రధాన కార్యదర్శి చరణ్, న్యాయవాది వడ్డే ఉరుకుంద, రజక సంఘం అధ్యక్షుడు హనుమన్న, నందవరం సీనియర్ నాయకులు, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు శివ, వీరేష్, లోకేష్, శివ, కాసిం, రవి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

**అటవీ శాఖ అధికారులు భారీ ర్యాలీ.**



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 03**

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం అటవీ శాఖ అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణులను కాపాడండి, వాటికి ఎటువంటి హాని కలిగించవద్దు అంటూ ఫ్లెక్సీలు చేత భూని వెంకటాపురం పట్టణ పురవీధులలోభారి ర్యాలీ నిర్వహించారు. వెంకటాపురం ఎఫ్ డి ఓ గ్వాలియా, వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుద్దపల్లి వంశీకృష్ణ,, వాజేడు దూల పురం ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎఫ్డిఓ పరిధిలోని వాజేడు, దూలాపురం, వెంకటాపురం ఫారెస్ట్ సిబ్బంది, అధికారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం తలకిందుల విన్యాసాలు

**మార్చి 04 (పల్లె వెలుగు దినపత్రిక):**

అమెరికాతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఎవరూ సమర్థించజాలనిది. కాని ఏదో విధంగా దాన్ని సమర్థించుకోడానికి మోడీ బృందం నానా తిప్పలూ పడుతోంది. అందుకోసం ఒకదానివెంట మరొకటిగా అర్థం, పర్థం లేని వాదనలను ముందుకు తెస్తోంది. జొన్నలు, సోయా చిక్కుళ్ళు, డి.డి.జి.లు (డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్స్-వరి, గోధుమ, మొక్కజొన్న వంటి ధాన్యాల నుండి ఇథనాల్‌ను వెలికి తీసిన తర్వాత మిగిలిన భాగం) వంటివి అమెరికా నుండి దిగుమతి చేసుకోవడం వలన పశువుల మేత ఖరీదు తగ్గిపోతుందని, ఆ విధంగా రైతులకు ఈ ఒప్పందం ఉపయోగకరంగా ఉంటుందని చేస్తున్న వాదన వాటిలో ఒకటి. అంటే ఈ ధాన్యాల దిగుమతి వలన దేశీయంగా వాటి ధరలు తగ్గిపోతాయని చెప్తూ ఆ విధంగా తగ్గిపోవడం మంచిదేనంటోంది ప్రభుత్వం. అసలు ఏ దేశమైనా దిగుమతుల మీద సుంకాలను ఎందుకు విధిస్తుంది? ఎప్పుడు విధిస్తుంది? ఆ దిగుమతయ్యే సరుకుల ధరలు అవే సరుకులను దేశీయంగా ఉత్పత్తి చేసినప్పుడు వాటికి నిర్ణయించే ధరల కన్నా తక్కువగా ఉన్నప్పుడే వాటి దిగుమతుల మీద సుంకాలను విధిస్తుంది. దిగుమతి చేసుకున్న సరుకులు దేశీయ ఉత్పత్తులకన్నా చౌకగా దొరుకుతాయి గనుక దిగుమతి చేసుకుంటేనే ప్రజలకు ఎక్కువ ప్రయోజనకరం అని ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న వాదనే గనుక సరైనది అయితే అప్పుడు ఏ దిగుమతి మీదా ఎటువంటి సుంకమూ విధించకూడదు కదా? అసలు దిగుమతుల మీద సుంకాలు ఎందుకు విధిస్తారు? అలా సుంకాలు విధించినందువలన దేశీయంగా ఆ సరుకులను ఉత్పత్తి చేయడానికి ప్రోత్సాహం లభిస్తుంది. అందువలన ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఆ సరుకుల అమ్మకాల ద్వారా దేశీయ ఉత్పత్తిదారుల ఆదాయాలు పెరుగుతాయి. దాంతో అనేక ఇతర సరుకులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుంది. ఆ సరుకులను ఉత్పత్తి చేయడానికి అవసరమైన అదనపు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. చౌకగా లభిస్తాయన్న పేరుతో ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటే అప్పుడు ఈ ఆదాయాలు, ఉపాధి అవకాశాలు బైట దేశాలకు పోతాయి. ఇదికాక మరొక కారణం కూడా ఉంది. సరుకులను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవాలంటే అందుకు విదేశీ మారకద్రవ్యం అవసరం. మనకు విదేశీ మారకద్రవ్యం నిల్వలు ఎప్పుడూ తక్కువగానే ఉంటాయి. అందుచేత వీలైనన్ని సరుకులను దేశీయంగా ఉత్పత్తి చేసుకోగలిగితే విదేశీ మారక నిల్వలను కరిగిపోకుండా నిలుపుకోగలుగుతాం. మరి చౌకగా లభించే దిగుమతులను ఉపయోగించి తక్కువ ధరలకే ఇక్కడ సరుకులను ఉత్పత్తి చేయగల అవకాశాలను మనం ఎందుకు వదులుకోవాలి? అన్న ప్రశ్న తలెత్తుతుంది (పశువుల మేతకు ముడిసరుకుగా ఉపయోగించే జొన్నలు, సోయా చిక్కుళ్ళు, వగైరా తక్కువ ధరకే దొరికితే అప్పుడు పాడి, మాంసం, పౌల్ట్రీ రంగాలలో ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను తక్కువ ధరలకు అమ్మగలుగుతారు.). అయితే ఇలా చౌకగా అమ్మడానికి వీలుగా ఆ ముడిసరుకులను దిగుమతి చేసుకోవడం ఒక్కటే ఇందుకు పరిష్కారం కాదు. వాటికి ప్రభుత్వం సబ్సిడీలు ప్రకటించి దేశీయంగా ఉత్పత్తి చేయడానికి ప్రోత్సాహం అందించవచ్చు. అప్పుడు దేశీయంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ మారకద్రవ్యాన్ని కూడా పదిలంగా ఉంచుకోవచ్చు. చాలా కాలం నుంచీ అమెరికా చేస్తున్నది ఇదే. తన వ్యవసాయ రంగానికి అమెరికా అందించే సబ్సిడీ చాలా భారీగా ఉంటుంది. మొత్తం ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే వ్యవసాయ పంటల విలువలో సగానికి పైబడి వారికి సబ్సిడీగా ప్రభుత్వం అందిస్తోంది. అమెరికాలో రైతుల సంఖ్య చాలా తక్కువ కనుక వారికి ఈ సబ్సిడీని నేరుగా నగదు రూపంలోనే బదిలీ చేస్తోంది. అదే సమయంలో ఇండియా వంటి ఇతర దేశాలు తమ రైతాంగానికి అందించే సబ్సిడీలను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అటువంటి సబ్సిడీలు మార్కెట్‌లో అనవసర జోక్యాన్ని పెంచి ధరల నిర్ణయ ప్రక్రియను తప్పుదోవ పట్టిస్తాయంటూ వాదిస్తోంది. యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా తమ రైతులకు భారీగా సబ్సిడీలు అందిస్తాయి. ఆ దేశాలు తమ రైతులకు సబ్సిడీలు ఇస్తే అది ప్రోత్సాహకం. మన దేశం ఇస్తే అది మార్కెట్‌లో అనుచిత జోక్యం అన్నది అగ్రదేశాల వాదన. ఉదాహరణకు పత్తి సాగును తీసుకుందాం. ఇప్పటికే పత్తి మార్కెట్ మన దేశంలో కుంగిపోయి వుంది. రానున్న కాలంలో దిగుమతులు వచ్చిపడతాయన్న ముందస్తు అంచనా ఈ మార్కెట్‌ను మరింత కుంగదీస్తోంది. ఈ పత్తిని అమెరికాలో పండించే రైతు ప్రతీ ఒక్కరికీ సగటున 1,27,000 డాలర్లు సబ్సిడీ ఇటీవలి వరకూ ఇచ్చారు. బ్రెజిల్ దీనిమీద ఫిర్యాదు చేస్తే కొద్దిగా తగ్గించారు. ఇప్పుడు కూడా అమెరికాలో పత్తిరైతు సగటున కనీసం ఒక కోటి రూపాయల మేరకు సబ్సిడీ పొందుతున్నాడు. ఆ దేశంలో పత్తిరైతులు కేవలం 27000 మంది మాత్రమే ఉన్నారు. అందుచేత వారికి నేరుగా ఆ సబ్సిడీని నగదు రూపంలో అందించడం ఆ ప్రభుత్వానికి కష్టమేమీ కాదు. ఇప్పుడు మనం గనుక చౌకగా లభించే సరుకులనన్నింటినీ దిగుమతి చేసుకోవడమే మంచిది అన్న వాదనను అంగీకరిస్తే అప్పుడు మన దేశంలో ఆదాయాలు తగ్గిపోతాయి. ఉపాధి అవకాశాలు కుంగిపోతాయి. పైగా మన ఆహార భద్రత కూడా దెబ్బ తింటుంది. అమెరికా నుండి, ఇ.యు దేశాల నుండి ఆ యా ప్రభుత్వాలందించే భారీ సబ్సిడీల దన్నుతో మన దేశానికి వచ్చిపడే ఆహార ధాన్యాల దిగుమతులతో పోటీ చేయలేక ఆహార ధాన్యాలను సాగు చేస్తున్న కోట్లాదిమంది మన రైతాంగం చితికిపోతారు. ఇలా అమెరికా నుండి దిగుమతులకు తలుపులు తెరచినందువల్ల మన భారతీయ సరుకులకు అమెరికాలో ప్రవేశం లభిస్తుందని, అమెరికన్ మార్కెట్ పరిమాణం 30 ట్రిలియన్ డాలర్ల బ్రహ్మాండమైన సైజుతో ఉందని, అందులోకి ప్రవేశించడం అంటే మన పంట పండినట్టేనని ప్రభుత్వం చెప్తోంది. ప్రభుత్వం చెప్తున్న 30 ట్రిలియన్లు అమెరికా జిడిపి కి సంబంధించినది. ఇకవేళ ఇండియా అమెరికన్ మార్కెట్లోకి విజయవంతంగా ప్రవేశించగలిగినా, ఆ మార్కెట్లో ఒక చిన్న భాగాన్ని మాత్రమే చేజిక్కించుకోగలుగుతుంది. ప్రభుత్వం వాదన చూస్తుంటే భారీ ఆర్థిక వ్యవస్థ ఉన్న ఏ దేశంతోనైనా ఒప్పందం కుదుర్చుకోవడం, ఆ ఒప్పందంలో ఎన్ని ప్రతికూల షరతులు వున్నప్పటికీ. మనకు లాభసాటిగానే పరిణమిస్తుందన్నట్టు అనుకోవాలి! ఈ మధ్య ప్రభుత్వం కొత్త ఎత్తుగడ పన్నింది. రైతులను చీల్చి వారి వ్యతిరేకతను నీరుగార్చాలని అది ప్రయత్నిస్తోంది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ రైతులు ప్రధానంగా పండించే గోధుమ, వరి పంటల జోలికి అమెరికా ఒప్పందం రాలేదు కనుక వారెవరూ ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించకూడదని ప్రభుత్వం చెప్తోంది. అంటే జమ్ముకాశ్మీర్‌లో పళ్ళతోటల రైతులు నష్టపోయినా, మహారాష్ట్రలో పత్తి రైతులు నష్టపోయినా ఉత్తరప్రదేశ్ రైతులు పట్టించుకోకూడదని అంటోంది. ఇది కేవలం రైతులను చీల్చి వారి ఐక్యతను భగం చేసే కుట్ర మాత్రమే కాదు, రైతులకు వారి స్వంత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని, ఈ దేశంలో బాధ్యతగల పౌరులుగా వారు ఆలోచించనవసరం లేదని, ప్రజాస్వామ్య స్పందన వారికి ఉండనవసరం లేదని మోడీ ప్రభుత్వం చెప్తోంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ పౌరుడూ తక్కిన వారందరి మంచి చెడ్డలను కూడా పట్టించుకోవాలి. వారి ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ చర్యలనైనా అడ్డుకోవాలి. ప్రభుత్వం చేస్తున్న అర్థరహిత వాదనలు ఎలా ఉన్నా, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఒక ”అసమాన ఒప్పందం” అన్నది వాస్తవం. దీనిని మన దేశ ప్రజలమీద ట్రంప్ ప్రభుత్వం బలవంతంగా రుద్దుతోంది. ట్రంప్ మెప్పు పొందడం ప్రధానంగా భావిస్తున్న మోడీ ప్రభుత్వం అందుకు వంత పాడుతోంది. అయితే, ఇప్పుడు అమెరికా సుప్రీం కోర్టు ట్రంప్ సుంకాలు రాజ్యాంగ విరుద్ధం అంటూ తీర్పు చెప్పింది. తన ఇష్టం వచ్చినట్టు సుంకాలు విధించే అధికారం ట్రంప్‌నకు లేదని, అమెరికన్ పార్లమెంటుకు మాత్రమే ఉన్న అధికారాలను ట్రంప్ తన చేతుల్లోకి తీసుకోకూడదని ఆదేశించింది. ఈ తీర్పు ఒక విధంగా మన దేశానికి దక్కిన మంచి అవకాశం. ఈ అసమాన ఒప్పందం నుండి బైట పడడానికి అమెరికన్ సుప్రీం కోర్టు తీర్పు ఆధారం కాగలదు. కనీసం ఇప్పుడైనా మోడీ ప్రభుత్వం ఈ ఒప్పందం నుండి బైటపడకపోతే ఈ దేశ ప్రజానీకం మోడీ ప్రభుత్వాన్ని క్షమించదు. మన ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి వ్యూహం కూడా సవ్యంగా లేదు. ఎగుమతులను పెంచుకోడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలన్న వ్యూహంతో ప్రభుత్వం అమెరికాతో మాత్రమే కాక, ఇయు దేశాలతో, బ్రిటన్‌తో, యు.ఎ.ఇ తో, మరికొన్ని దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఒకదాని తర్వాత ఒకటిగా చేసుకుంటోంది. ప్రపంచ మార్కెట్ పరిస్థితి మాత్రం ఈ వ్యూహానికి అనుగుణంగా లేదు. ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ రోజురోజుకూ కుదించుకుపోతోంది. ఈ సమయంలో ఒక దేశం తన ఎగుమతులను పెంచుకుని లాభపడాలంటే మరికొన్ని దేశాలు దాని వలన నష్టపోవలసిందే. అందువలన ఈ వ్యూహం మూడవ ప్రపంచ దేశాల మధ్య ఒక తీవ్ర పోటీ నెలకొనడానికి దారి తీస్తుంది. అంతేకాక, దీనివలన మరి కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. ఎగుమతులను పెంచుకోవాలంటే ముందు బహుళజాతి కంపెనీల ప్రవేశానికి మన దేశం పూలబాట వేయాలి. ఒకసారి ప్రవేశించాక ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు సైతం ఆ బహుళజాతి కంపెనీల ఆదేశాలకు అనుగుణంగా



మాత్రమే నడుచుకోవాలి. అంతేకాక, ఎగుమతులవల్ల కొద్ది రంగాలకు ప్రయోజనం కలిగినా, అనేక ఇతర రంగాలకు పెరిగిన విదేశీ పోటీ కారణంగా నష్టం వాటిల్లుతుంది. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించే ప్రభుత్వం అనుసరించాల్సిన సమతుల్య అభివృద్ధి వ్యూహం ఎలా ఉండాలి? మూడవ ప్రపంచంలోని తక్కిన దేశాలకు నష్టదాయకమైన దిశలో పోటీకి దిగే బదులు దేశీయంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం మీద దృష్టి పెట్టడం ప్రధానంగా ఉండాలి. వ్యవసాయ రంగంలో సాధించే అభివృద్ధి మొత్తం దేశాభివృద్ధికి దారితీస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాలంలో మన దేశం ఇటువంటి వ్యూహాన్నే అనుసరిస్తూ వచ్చింది. ఆ వ్యూహం వలన మన దేశపు జిడిపి వృద్ధిరేటు మందకొడిగానే ఉండిపోయిందని వాదించేవాళ్ళు ఉన్నారు. అలా మందకొడితనం లేకుండా జిడిపి వృద్ధి వేగం పుంజుకోవాలంటే భూ సంస్కరణలను, భూ ఉత్పాదకతను పెంచే ఇతర చర్యలను ప్రభుత్వం చేపట్టడం పరిష్కారం. అప్పుడు వ్యవసాయ రంగం వృద్ధి వేగం పుంజుకుంటుంది.మార్కెట్ పరిమాణం 30 ట్రిలియన్ డాలర్ల బ్రహ్మాండమైన సైజుతో ఉందని, అందులోకి ప్రవేశించడం అంటే మన పంట పండినట్టేనని ప్రభుత్వం చెప్తోంది. ప్రభుత్వం చెప్తున్న 30 ట్రిలియన్లు అమెరికా జిడిపి కి సంబంధించినది. ఇకవేళ ఇండియా అమెరికన్ మార్కెట్లోకి విజయవంతంగా ప్రవేశించగలిగినా, ఆ మార్కెట్లో ఒక చిన్న భాగాన్ని మాత్రమే చేజిక్కించుకోగలుగుతుంది. ప్రభుత్వం వాదన చూస్తుంటే భారీ ఆర్థిక వ్యవస్థ ఉన్న ఏ దేశంతోనైనా ఒప్పందం కుదుర్చుకోవడం, ఆ ఒప్పందంలో ఎన్ని ప్రతికూల షరతులు వున్నప్పటికీ. మనకు లాభసాటిగానే పరిణమిస్తుందన్నట్టు అనుకోవాలి! ఈ మధ్య ప్రభుత్వం కొత్త ఎత్తుగడ పన్నింది. రైతులను చీల్చి వారి వ్యతిరేకతను నీరుగార్చాలని అది ప్రయత్నిస్తోంది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ రైతులు ప్రధానంగా పండించే గోధుమ, వరి పంటల జోలికి అమెరికా ఒప్పందం రాలేదు కనుక వారెవరూ ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించకూడదని ప్రభుత్వం చెప్తోంది. అంటే జమ్ముకాశ్మీర్‌లో పళ్ళతోటల రైతులు నష్టపోయినా, మహారాష్ట్రలో పత్తి రైతులు నష్టపోయినా ఉత్తరప్రదేశ్ రైతులు పట్టించుకోకూడదని అంటోంది. ఇది కేవలం రైతులను చీల్చి వారి ఐక్యతను భగం చేసే కుట్ర మాత్రమే కాదు, రైతులకు వారి స్వంత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని, ఈ దేశంలో బాధ్యతగల పౌరులుగా వారు ఆలోచించనవసరం లేదని, ప్రజాస్వామ్య స్పందన వారికి ఉండనవసరం లేదని మోడీ ప్రభుత్వం చెప్తోంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ పౌరుడూ తక్కిన వారందరి మంచి చెడ్డలను కూడా పట్టించుకోవాలి. వారి ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ చర్యలనైనా అడ్డుకోవాలి. ప్రభుత్వం చేస్తున్న అర్థరహిత వాదనలు ఎలా ఉన్నా, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఒక ”అసమాన ఒప్పందం” అన్నది వాస్తవం. దీనిని మన దేశ ప్రజలమీద ట్రంప్ ప్రభుత్వం బలవంతంగా రుద్దుతోంది. ట్రంప్ మెప్పు పొందడం ప్రధానంగా భావిస్తున్న మోడీ ప్రభుత్వం అందుకు వంత పాడుతోంది. అయితే, ఇప్పుడు అమెరికా సుప్రీం కోర్టు ట్రంప్ సుంకాలు రాజ్యాంగ విరుద్ధం అంటూ తీర్పు చెప్పింది. దానితోబాటు మొత్తం దేశ ఆర్థిక వృద్ధీ వేగాన్ని అందుకుంటుంది. ప్రభుత్వం వాదన చూస్తుంటే భారీ ఆర్థిక వ్యవస్థ ఉన్న ఏ దేశంతోనైనా ఒప్పందం కుదుర్చుకోవడం, ఆ ఒప్పందంలో ఎన్ని ప్రతికూల షరతులు వున్నప్పటికీ. మనకు లాభసాటిగానే పరిణమిస్తుందన్నట్టు అనుకోవాలి! ఈ మధ్య ప్రభుత్వం కొత్త ఎత్తుగడ పన్నింది. రైతులను చీల్చి వారి వ్యతిరేకతను నీరుగార్చాలని అది ప్రయత్నిస్తోంది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ రైతులు ప్రధానంగా పండించే గోధుమ, వరి పంటల జోలికి అమెరికా ఒప్పందం రాలేదు కనుక వారెవరూ ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించకూడదని ప్రభుత్వం చెప్తోంది. అయితే, నయా ఉదారవాద విధానాల బాట పట్టిన తర్వాత ఈ వ్యూహాన్ని విడిచిపెట్టి చాలా నష్టపోయాం. మన దేశం ఈ విషయాన్ని ఎంత త్వరగా గ్రహిస్తే అంత మేలు.

# 'జన్ విచార్ మంచ్' -అసమానతల యుగంలో మీడియా

మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):

లక్నో 'జన్ విచార్ మంచ్' ఇటీవల నిర్వహించిన సదస్సులో ప్రఖ్యాత పాత్రికేయుడు, రచయిత పి.సాయినాథ్ ప్రసంగించారు. సాయినాథ్ తన ప్రసంగాన్ని 2024లో జరిగిన అనంత్ అంబానీ వివాహంతో ప్రారంభించారు (వివరాలు సంక్షిప్తంగా). ఆ వివాహానికి రూ.5,000 కోట్లు ఖర్చు చేశారు. ప్రధానమంత్రి, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, సినీతారలు, అధికారులు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు. మరోవైపు, మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో, ఆర్థిక ఇబ్బందుల కారణంగా మూడు లక్షల మంది రైతు కుటుంబాలకు చెందిన కుమార్తెలకు వివాహం చేయడం సాధ్యం కాలేదు. అంబానీ వివాహంపై చేసిన ఖర్చు ఒక వ్యాపార పెట్టుబడి మాత్రమేనని, ఇది ఆయన సంపదలో కేవలం 0.27 శాతం మాత్రమేనని, దానిని ఆయన ఒక సంవత్సరంలోనే సులభంగా రాబట్టుకున్నారని సాయినాథ్ పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, సీనియర్ అధికారులు హాజరైన ఇలాంటి హై-ప్రొఫైల్ పెళ్లిలో అడవులు, ఖనిజాలు లేదా ప్రజా సంస్థలకు సంబంధించిన కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం సహజం. అంబానీ వివాహ వార్తలు నెలల తరబడి మీడియా శీర్షికల్లో నిండిపోయినప్పటికీ, విదర్భ రైతుల దుస్థితి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. రైతుల ఆత్మహత్యలకు ఒక ముఖ్య కారణం వారి కుమార్తెలకు పెళ్లి చేయలేకపోవడమేనని ఒక సర్వే సూచించింది. విలాసవంతమైన ఆ వివాహాన్ని లేదా రైతుల ఆత్మహత్యలను ఏ మీడియా సంస్థ విమర్శించలేదు. నేడు, మనం ఆర్థిక, సామాజిక, న్యాయ, భాష, లింగ ఆధారిత అసమానతలు తీవ్రమైన దశలో వున్నాం. "చట్టం ముందు అందరూ సమానమే" అనే భావన కేవలం సిద్ధాంతపరమైన ప్రకటన మాత్రమే! అర్ణబ్ గోస్వామి 24 గంటల్లోనే బెయిల్ పొందారు కానీ కేరళకు చెందిన పాత్రికేయుడు సిద్ధిఖ్ కప్పన్ హత్రాస్ కేసును కవర్ చేసినందుకు రెండున్నర సంవత్సరాలు జైలులో ఉన్నారు. కోవిడ్ సమయంలో అనారోగ్యానికి గురైనప్పుడు అతన్ని మధురలోని ఆసుపత్రి మంచానికి గొలుసులతో బంధించారు. లఖింపూర్ ఖేరీలో ఒక మంత్రి కుమారుడు తేనీ, తన కారుతో ఐదుగురు రైతులతో సహా తొమ్మిది మందిని చంపి, ఇప్పుడు బెయిలుపై బయట ఉన్నాడు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు "బెయిల్ నియమం, జైలు మినహాయింపు" అని చెప్పినప్పటికీ ఉమర్ ఖాలిద్ ఐదు సంవత్సరాలుగా విచారణ లేకుండా జైలులో ఉన్నాడు. నేడు, ఒక పోలీస్ కానిస్టేబుల్ కూడా సుప్రీంకోర్టు కంటే ఎక్కువ శక్తివంతంగా కనిపిస్తున్నాడు. 1991 నుండి దేశంలో ఆర్థిక అసమానత నిరంతరం పెరుగుతోంది. 1990లో బిలియనీర్లు (శత కోటీశ్వరులు) ఎవరూ లేరు. 2024 నాటికి, 211 మంది బిలియనీర్లున్నారు, వీరి సంపద దేశ జిడిపిలో 26 శాతం ఉంది. వారి మొత్తం సంపద రైతుల బడ్జెట్ కంటే 62 రెట్లు ఎక్కువ. కుల ఆధారిత అసమానత గురించి మాట్లాడుతూ, 90 శాతం మంది బిలియనీర్లు ఉన్నత కులాలకు చెందినవారేనని సాయినాథ్ ఎత్తిచూపారు. కోవిడ్ మహమ్మారి సమయంలో 90 శాతం మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు, 24 మంది కొత్త బిలియనీర్లు ఉద్భవించారు. ముఖ్యంగా ఫార్మా, ఆరోగ్య సంరక్షణ రంగాల నుండి. ఫోర్బ్స్ పత్రిక ప్రకారం, భారతదేశం బిలియనీర్ల సంఖ్యలో మూడవ స్థానంలో ఉంది. కానీ మానవాభివృద్ధి సూచీలో 134వ స్థానంలో ఉంది. అంటే జనాభాలో ఒక్క శాతం మంది దేశ జాతీయ ఆదాయంలో 22.6 శాతం నియంత్రిస్తున్నారని దీని అర్థం. బ్రిటిష్ పాలనలో కూడా, సంపద అంతరం ఇంత ఎక్కువగా లేదు. స్వాతంత్ర్యోద్యమం కూడా ఇటువంటి అసమానతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమే. ఎన్నికల సంస్కరణలపై ఏడిఆర్ సంస్థ నివేదిక ప్రకారం, పార్లమెంటులోని 543 మంది ఎంపీలలో 2004లో 30 శాతం మంది కోటీశ్వరులు; 2009లో 58 శాతం; 2014లో 88 శాతం; 2024లో 93 శాతం మంది ఉన్నారు. వీరిలో 42 శాతం మంది రూ.10 కోట్లకు మించిన ఆస్తులు కలిగిన కోటీశ్వరులు. కాగా వీరంతా దేశంలోని పేదలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటారు. ప్రతిపక్ష పార్టీలకు నిధులు సమకూర్చే వారికి జైలు శిక్ష పడే ప్రమాదం ఉన్నందున, ప్రభుత్వం వాటికి నిధులను పరిమితం చేసింది. ఎలక్టోరల్ బాండ్ల పథకం బండారం కూడా బట్టబయలైంది. కష్టపడి పనిచేస్తే ఎవరైనా అంబానీ కావచ్చని తరచుగా అంటుంటారు కానీ ఈ దేశంలోని శ్రామిక మహిళల కంటే ఎవరు ఎక్కువగా శ్రమిస్తారు? ప్రపంచవ్యాప్తంగా శ్రామిక మహిళలు ప్రతిరోజూ మొత్తం 12.5 బిలియన్ గంటల చెల్లించని పని చేస్తున్నారని, దీని విలువ 10.8 ట్రిలియన్ డాలర్లు (సుమారు 980 లక్షల కోట్ల రూపాయలు) అని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నివేదికను సాయినాథ్ పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా ఎలన్



మస్క్ త్వరలో 1 ట్రిలియన్ డాలర్లు సంపాదిస్తారని అంచనా. ఇది లింగ అసమానత్వాన్ని ప్రతిబింబిస్తుంది. దీనిని ఆక్స్‌ఫామ్ మూడు స్థాయిల్లో (కులం, వర్గం, లింగం) వివక్షగా గుర్తించింది. అంబానీ సంపదతో సమానమైన సంపదను సాధించాలంటే, ఒకరు 5,090 సంవత్సరాలకు పైగా పని చేయాల్సి ఉంటుంది. మహిళల కోసం ప్రభుత్వ పథకాలలో కూడా కార్పొరేట్లు జోక్యం చేసుకుంటున్నాయి. ఇటీవల బీహార్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మహిళలకు రూ.10,000 ఇస్తామని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేస్తూ, ఈ డబ్బు ఎక్కడి నుండి వస్తుందని ఆయన ప్రశ్నించారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, బాల్వాడీ వంటి మహిళా కార్యక్రమాల నుండి నిధులు మళ్లించబడుతున్నాయి. అక్షయ పాత్ర మధ్యాహ్న భోజన పథకంలోకి ప్రవేశించి, 2.4 మిలియన్ల పిల్లలకు సాత్విక ఆహారం అందిస్తున్నట్లు చెప్పుకుంటోంది. ఒడిశాలో వేదాంత గ్రూప్ అంగన్వాడీలను నిర్వహిస్తోంది. అదే సమయంలో అదానీ నవీ ముంబైలో అంగన్వాడీలను నిర్వహిస్తోంది. లక్షల కోట్లను కాజేసి, చిన్న మొత్తాలను అందజేస్తున్నారని, ప్రభుత్వం తన బాధ్యతలను తప్పించుకుంటోందని ఇది చూపిస్తుంది. రైతు ఉద్యమాన్ని గత 30 ఏళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యమంగా సాయినాథ్ అభివర్ణించారు. న్యాయం కోసం డిమాండ్ చేస్తూ 52 వారాల పాటు సాగింది, లాభాల కోసం పనిచేసే కార్పొరేట్లను బహిరంగంగా సవాలు చేసింది. అయినప్పటికీ ఇది మీడియా కవరేజీలో ఎక్కువగా లేదు. మహమ్మారి సమయంలో కూడా ఢిల్లీ సరిహద్దుల్లో ఎండ, వాన, చలిని తట్టుకుంటూ బస చేశారు. ఫలితంగా 720 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. ట్రంప్ సుంకాల గురించి మీడియా ప్రజలను తప్పుదారి పట్టించే అంశంపై, ఆయన మహారాష్ట్ర ఉదాహరణను పేర్కొన్నారు. పత్తి రైతులు తమ ప్రయత్నాల ద్వారా క్వింటాల్‌కు రూ.8,125 ఎంఎస్పి పొందగలిగారు కానీ ట్రంప్ సుంకాలు విధించిన తర్వాత ప్రభుత్వం పత్తిపై ఎక్సైజ్ డ్యూటీ ఉపసంహరించుకోవడంతో ధరలు పడిపోయాయి. సోయాబీన్ రైతులు కూడా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. తోలుపై సుంకాల కారణంగా తమిళనాడులోని చిన్న చర్మ శుద్ధి కర్మాగారాలు మూతపడతాయి. వీటిలో చాలా దళితుల యాజమాన్యంలో ఉన్నవే. ప్రభుత్వ వాదనను ప్రతిధ్వనిస్తూ మీడియా సుంకాలపై ప్రజలను తప్పుదారి పట్టిస్తుంది. మీడియాపై కార్పొరేట్ నియంత్రణ గురించి మాట్లాడుతూ, 2023లో మీడియా పరిశ్రమ విలువ రూ.1.4 ట్రిలియన్లుగా ఉన్నది 2025కి? రూ.2.7 ట్రిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడిందని సాయినాథ్ తెలిపారు. అంబానీకి చెందిన జియో డిస్నీ హాట్‌స్టార్‌తో విలీనం కావడంతో ఈ పెరుగుదల సంభవించింది. నేడు, జర్నలిజం క్షీణిస్తోంది. దాని స్థానంలో మీడియా వస్తోంది. జర్నలిజం ప్రజల స్వరాన్ని ప్రతిబింబించడం లక్ష్యంగా పెట్టుకోగా, మీడియా లాభం కోసం ఉంది. నేటి జర్నలిస్టులు తరచుగా స్టెనోగ్రాఫర్లుగా వ్యవహరిస్తారు. వారు తమ యజమానులు చెప్పిన దానిని మాత్రమే టైప్ చేస్తారు. ప్రభుత్వ వ్యాపార ప్రకటనలను పొందడం ప్రాథమిక లక్ష్యంగా మారింది. దాదాపు అన్ని వార్తాపత్రికలు, ఛానెళ్లు కార్పొరేట్ నియంత్రణలో ఉన్నాయి. మెజారిటీ టెలివిజన్ ఛానెళ్లు అంబానీవే! అంబేద్కర్, గాంధీ అద్భుతమైన జర్నలిస్టులు. ఒక్కొక్కరు మూడు వార్తా పత్రికలను ప్రచురించారు. భగత్ సింగ్ ఒక విప్లవకారుడు. ఆయన ఒక ముఖ్యమైన జర్నలిస్ట్ కూడా! హిందీ, ఉర్దూ, పంజాబీ, ఆంగ్లంలో రాస్తూ ప్రజల సమస్యలను వినిపించారు. జైలులో ఉన్నప్పుడు పర్షియన్ కూడా అభ్యసించారు. దీనికి విరుద్ధంగా ఎలన్ మస్క్ త్వరలో 1 ట్రిలియన్ డాలర్లు సంపాదిస్తారని అంచనా. ఇది లింగ అసమానత్వాన్ని ప్రతిబింబిస్తుంది. దీనిని ఆక్స్‌ఫామ్ మూడు స్థాయిల్లో (కులం, వర్గం, లింగం) వివక్షగా గుర్తించింది. అంబానీ సంపదతో సమానమైన సంపదను సాధించాలంటే, ఒకరు 5,090 సంవత్సరాలకు పైగా పని చేయాల్సి ఉంటుంది. మహిళల కోసం ప్రభుత్వ పథకాలలో కూడా కార్పొరేట్లు జోక్యం చేసుకుంటున్నాయి. ఇటీవల బీహార్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మహిళలకు రూ.10,000 ఇస్తామని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేస్తూ, ఈ డబ్బు ఎక్కడి నుండి వస్తుందని ఆయన ప్రశ్నించారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, బాల్వాడీ వంటి మహిళా కార్యక్రమాల నుండి నిధులు మళ్లించబడుతున్నాయి. అక్షయ పాత్ర మధ్యాహ్న భోజన పథకంలోకి ప్రవేశించి, 2.4 మిలియన్ల పిల్లలకు సాత్విక ఆహారం అందిస్తున్నట్లు చెప్పుకుంటోంది. ఒడిశాలో వేదాంత గ్రూప్ అంగన్వాడీలను నిర్వహిస్తోంది. అదే సమయంలో అదానీ నవీ ముంబైలో అంగన్వాడీలను నిర్వహిస్తోంది. లక్షల కోట్లను కాజేసి, చిన్న మొత్తాలను అందజేస్తున్నారని, ప్రభుత్వం తన బాధ్యతలను తప్పించుకుంటోందని ఇది చూపిస్తుంది. రైతు ఉద్యమాన్ని గత 30 ఏళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యమంగా సాయినాథ్ అభివర్ణించారు. న్యాయం కోసం డిమాండ్ చేస్తూ 52 వారాల పాటు సాగింది, లాభాల కోసం పనిచేసే కార్పొరేట్లను బహిరంగంగా సవాలు చేసింది. అయినప్పటికీ ఇది మీడియా కవరేజీలో ఎక్కువగా లేదు. మహమ్మారి సమయంలో కూడా ఢిల్లీ సరిహద్దుల్లో ఎండ, వాన, చలిని తట్టుకుంటూ బస చేశారు. ఫలితంగా 720 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. ట్రంప్ సుంకాల గురించి మీడియా ప్రజలను తప్పుదారి పట్టించే అంశంపై, ఆయన మహారాష్ట్ర ఉదాహరణను పేర్కొన్నారు. పత్తి రైతులు తమ ప్రయత్నాల ద్వారా క్వింటాల్‌కు రూ.8,125 ఎంఎస్పి పొందగలిగారు కానీ ట్రంప్ సుంకాలు విధించిన తర్వాత ప్రభుత్వం పత్తిపై ఎక్సైజ్ డ్యూటీ ఉపసంహరించుకోవడంతో ధరలు పడిపోయాయి. సోయాబీన్ రైతులు కూడా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. తోలుపై సుంకాల కారణంగా తమిళనాడులోని చిన్న చర్మ శుద్ధి కర్మాగారాలు మూతపడతాయి. వీటిలో చాలా దళితుల యాజమాన్యంలో ఉన్నవే. ప్రభుత్వ వాదనను ప్రతిధ్వనిస్తూ మీడియా సుంకాలపై ప్రజలను తప్పుదారి పట్టిస్తుంది. మీడియాపై కార్పొరేట్ నియంత్రణ గురించి మాట్లాడుతూ, 2023లో మీడియా పరిశ్రమ విలువ రూ.1.4 ట్రిలియన్లుగా ఉన్నది 2025కి? రూ.2.7 ట్రిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడిందని సాయినాథ్ తెలిపారు. అంబానీకి చెందిన జియో డిస్నీ హాట్‌స్టార్‌తో విలీనం కావడంతో ఈ పెరుగుదల సంభవించింది. నేడు, జర్నలిజం క్షీణిస్తోంది. దాని స్థానంలో మీడియా వస్తోంది. జర్నలిజం ప్రజల స్వరాన్ని ప్రతిబింబించడం లక్ష్యంగా పెట్టుకోగా, మీడియా లాభం కోసం ఉంది. నేటి జర్నలిస్టులు తరచుగా స్టెనోగ్రాఫర్లుగా వ్యవహరిస్తారు. వారు తమ యజమానులు చెప్పిన దానిని మాత్రమే టైప్ చేస్తారు. ప్రభుత్వ వ్యాపార ప్రకటనలను పొందడం ప్రాథమిక లక్ష్యంగా మారింది. దాదాపు అన్ని వార్తాపత్రికలు, ఛానెళ్లు కార్పొరేట్ నియంత్రణలో ఉన్నాయి. మెజారిటీ టెలివిజన్ ఛానెళ్లు అంబానీవే! అంబేద్కర్, గాంధీ అద్భుతమైన జర్నలిస్టులు. ఒక్కొక్కరు మూడు వార్తా పత్రికలను ప్రచురించారు. భగత్ సింగ్ ఒక విప్లవకారుడు. ఆయన ఒక ముఖ్యమైన జర్నలిస్ట్ కూడా! హిందీ, ఉర్దూ, పంజాబీ, ఆంగ్లంలో రాస్తూ ప్రజల సమస్యలను వినిపించారు. జైలులో ఉన్నప్పుడు పర్షియన్ కూడా అభ్యసించారు. కేవలం 23 సంవత్సరాల వయస్సులో, ఆయన చాలా సాధించారు. హిందీ, ఉర్దూ, పంజాబీ, ఆంగ్లంలో రాస్తూ ప్రజల సమస్యలను వినిపించారు. జైలులో ఉన్నప్పుడు పర్షియన్ కూడా అభ్యసించారు. దీనికి విరుద్ధంగా ఎలన్ మస్క్ త్వరలో 1 ట్రిలియన్ డాలర్లు సంపాదిస్తారని అంచనా. ఇది లింగ అసమానత్వాన్ని ప్రతిబింబిస్తుంది. దీనిని ఆక్స్‌ఫామ్ మూడు స్థాయిల్లో (కులం, వర్గం, లింగం) వివక్షగా గుర్తించింది. అంబానీ సంపదతో సమానమైన సంపదను సాధించాలంటే, ఒకరు 5,090 సంవత్సరాలకు పైగా పని చేయాల్సి ఉంటుంది. మహిళల కోసం ప్రభుత్వ పథకాలలో కూడా కార్పొరేట్లు జోక్యం చేసుకుంటున్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదలకు అనుకూలంగా మార్పు జరుగుతుందని మనం ఆశించలేమని ముగింపులో సాయినాథ్ నొక్కి చెప్పారు. పని హక్కు, విద్యా హక్కు, ఆహార హక్కును రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా గుర్తించాలని ప్రజలతో కలిసి మనం డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన హిందుస్థాన్ మాజీ ఎడిటర్ నవీన్ జోషి మాట్లాడుతూ నేడు ప్రెస్ ఒక ఫ్యాక్టరీలా పనిచేస్తోందని, వార్తా పత్రికలను ఉత్పత్తులుగానూ, పాఠకులను వినియోగదారులుగానూ చూస్తున్నారని అన్నారు. అంబానీకి చెందిన జియో డిస్నీ హాట్‌స్టార్‌తో విలీనం కావడంతో ఈ పెరుగుదల సంభవించింది. నేడు, జర్నలిజం క్షీణిస్తోంది. దాని స్థానంలో మీడియా వస్తోంది. జర్నలిజం ప్రజల స్వరాన్ని ప్రతిబింబించడం లక్ష్యంగా పెట్టుకోగా, మీడియా లాభం కోసం ఉంది.

# దిలీప్ హత్య ఘటనపై టీడీపీ నేత రితేష్ రెడ్డి భరోసా, ఆర్థిక సహాయం

**దర్యాప్తు వేగవంతం చేయాలని డిమాండ్**



కాశినాయన మార్చి 3 (పల్లె వెలుగు)

గంగనపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు దిలీప్ అత్యంత కిరాతకంగా హత్యకు గురైన ఘటనపై బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కే. రితేష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నేడు కాశి నాయన మండలం గంగనపల్లి గ్రామంలో బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న దిలీప్ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై పోలీసు అధికారులు, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులను గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ( ఎస్ బి వి ఆర్) ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం తరఫున కూడా బాధిత కుటుంబానికి తగిన న్యాయం మరియు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్నతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

# ప్రభుత్వ ప్రొద్బలంతో అటవీశాఖ అధికారులు వీరంగం

**పోడు రైతులను ఇబ్బంది పెడితే తిరుగుబాటు తప్పదు**

**బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతిలి**

ములుగు జిల్లా బ్యూరో



ప్రభుత్వ అండతో అటవీశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, పట్టాలున్నా గిరిజన పోడు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో గిరిజన పోడు రైతులు ఎన్నో ఏళ్ళుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూముల్లో అటవీశాఖ అధికారులు కందకాలు తీయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు, ప్రజాపాలనని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పోడు భూములపై ఫారెస్ట్ అధికారులతో దౌర్జన్యం చేపించడం సిగ్గుచేటు అని అన్నారు , స్థానిక మంత్రి కి ఇంత జరుగుతుంటే కనపడటం లేదా అని ప్రశ్నించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ గిరిజన రైతులకు పోడు పట్టాలిచ్చి గిరిజన రైతులకు న్యాయం చేశారని అన్నారు,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములను గిరిజనుల నుండి ఫారెస్ట్ అధికారులతో లాక్కోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు, ఆదివాసీలను అటవీశాఖ అధికారులు, ఇబ్బంది గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్ని మాటలు చెప్పిన మంత్రి సీతక్క , ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని,ఇప్పుడు గిరిజనులు కనపడడం లేదా అని దుయ్యబట్టారు,పోడు రైతులకు అండగా ఉంటామని గిరిజన రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు.

# మట్టిని తవ్వేయి -ఇసుకను చేసేయ్

**చోద్యం చూస్తున్న అధికారులు**



వెల్దండ మార్చి 03 పల్లె వెలుగు దినపత్రిక:

వాగుల్లో సాధారణ ఇసుక దొరకడం కరువైంది. నిత్యం వాగుల్లోంచి ఇసుకను తోడేసి మాఫియా అక్రమ రవాణాకు పాల్పడుతోంది. దీంతో నాణ్యమైన ఇసుక దొరకడం కష్టతరమైంది. మండల పరిధిలోని బొల్లంపల్లి కొత్త చెరువులో కొంతమంది ఇసుక వ్యాపారులు చెరువులో క్వారీలు చేసి మట్టిని తవ్వి మట్టిపై నీటిని పడితే మట్టి కొట్టుకుపోయి ఇసుక మిగులుతుంది. మండలంలోని 80 శాతం వ్యవసాయ పొలాల్లో, చెరువుల్లో మట్టిని ఫిల్టర్ చేస్తూ ఇసుక వ్యాపారం చేస్తున్నారు. ఫిల్టర్ ఇసుక రవాణా జోరుగా సాగుతున్న అధికారులకు పట్టని పరిస్థితి నెలకొంది. రాత్రి సమయంలో ఎక్కువగా, పట్టపగలే ట్రాక్టర్లతో తరలిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ప్రకృతిని దోచుకుంటున్నా.. అధికారులు పట్టి పట్టనట్లు ఉండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను, ఒక ఫిల్టర్ ను అరికట్టాలని కోరుతున్నాను.

# మహిళ మృతికి కారకులైన నిందితులకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**పేరూరు పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు కోర్ట్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్,ఐ పి ఎస్**



**ములుగు జిల్లా బ్యూరో**

చెరపల్లి గ్రామం, మంగపేట మండలానికి చెందిన ఫిర్యాదుదారు కుకట్ల రాజమ్మ ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో మృతురాలు కాటా రాణి మృతికి సంబంధించి విచారణ జరిగింది. క్రైం నం.19/2017, సెక్షన్ 304(బి ఐపీసీ , పెరూరు పోలీస్ స్టేషన్ సంబంధిత కేసులో న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఆమె భర్త (ఏ 1) కాటా మహేష్ మరియు (ఏ 2) కాటా కన్న (భార్య: చిన్న నర్సయ్య) ను గౌరవ న్యాయమూర్తి శ్రీమతి ఎస్.వి.పి. సూర్య చంద్ర కళ (స్పెషల్ జడ్జి ఫంకోర్టు కమ్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, ములుగు) ఈ తీర్పును వెలువరిస్తూ ఇద్దరు దోషులుగా తేలినట్లు పేర్కొంది.కాగా ఇద్దరు నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడమే కాకుండా, ఒక్కరికి రూ.5,000/- జరిమానా విధించబడింది. ఈ కేసును సమగ్రంగా పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాధారాలతో కోర్టులో సమర్పించిన దర్యాప్తు అధికారులైన శ్రీ రాహుల్ హెగ్డే, ఐపీఎస్ , ప్రస్తుత ఏటూరునాగారం ఏ ఎస్ పి శ్రీ మనన్ భట్,ఐపీఎస్ , సీఐ ఎం. రమేష్ , ఎస్ హెచ్ ఓ శ్రీ కె. కృష్ణ ప్రసాద్ ఎస్సై, కోర్టు మానిటరింగ్ అధికారి శ్రీ కిషోర్ డీఎస్పీ, కోర్టు లియాజనింగ్ అధికారి శ్రీ లక్ష్మణ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డి. రామ్ సింగ్, సీడీఓ శ్రీ జి. నాగరాజు పీసీ మరియు సంబంధిత సిబ్బందికి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ఐపిఎస్ అభినందనలు తెలియజేశారు.అలాగే ఈ తీర్పు ద్వారా మహిళలపై జరిగే అఘాయిత్యాలకు కఠిన చర్యలు తప్పవని మరోసారి స్పష్టమైందని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు శాఖ నేరాల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

# కర్నూలు జిల్లా విద్యార్థి సంఘం నాయకుడు

**రఘునాథ్ విద్యార్థి సంఘం లో చేరిక**





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 3**

ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం శిపిఆర్ఎస్ వైఎఫ్రి లోకి కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థి సంఘం నాయకుడు రఘునాథ్ ని కడప నగరంలోని పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నేడు పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ సాదరంగా పిఆర్ఎస్ వైఎఫ్ విద్యార్థి సంగం లోకి ఆహ్వానించటం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలపైన కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ,యువత సమస్యల పరిష్కారం కోసం, రాజీ లేని పోరాటాలు చేస్తానని .మన రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల పైన, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు కోసం, మనకు రావాల్సిన వాటలపైన, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చెయ్యాల్సిన అవశ్యకత అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర కన్వీనర్ నన్నుసంతోషం గా పి ఆర్ ఎస్ వై ఎఫ్ విద్యార్థి సంఘం లోకి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలుపుతు నా పైన పెట్టుకున్ననమ్మకని నిలబెట్టుకుంటానని నిరంతరం విద్యార్థుల ఉద్యమాలకు కృషి చేస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర నాయకుడు ఓరుగంటి నాగేంద్రబాబు, పిఆర్ఎస్ వైఎఫ్ నగర కార్యదర్శి ప్రవీణ్ , వెంకట ప్రసాద్, సతీష్, కృష్ణా పాల్గొన్నారు.

# ములుగు ఎస్పీ క్యాంప్ ఆఫీసులో ఘనంగా హోలీ సంబరాలు

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 3**

ములుగు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రామనాద్ కేకన్ ఆధ్వర్యంలో ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హోలీ, సంబరాలు ఘనంగా జరిగాయి. డీజే సౌండ్ పాటలతో ఎస్పీగారు అదిరిపోయే స్టెప్పులు వేసి సంబరాలకు నేతృత్వం వహించారు. పోలీస్ సిబ్బందితో కలిసి రంగులు పూసుకుని, స్వీట్లు పంచుకుని ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. మహిళా పోలీస్ సిబ్బంది కూడా డ్యాన్స్ చేసి సంబరాలను మరింత రంగుల రాజ్యంగా మార్చారు.ఈ సందర్భంగా ఎస్పీ రామనాద్ కేకన్ ములుగు జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి హోలీ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంబరాలు సిబ్బంది మధ్య బాంధవ్యాన్ని మరింత బలపరిచాయని, ప్రజలతో సమీపంగా ఉండే వాతావరణాన్ని పెంపొందించాయని ఎస్పీ తెలిపారు.

# రేవంత్ సర్కార్ హయాంలో రిటైర్డ్ ఉద్యోగులకు సర్కార్ ఉరి

**మొదటి పేజీ తరువాయి**

హెల్త్ కార్డులు ఇస్తామని రెండేండ్లుగా చెప్తున్నారు. కానీ ప్రకటనలు తప్ప ఇప్పటివరకూ ఎలాంటి ఫలితం కానరావడం లేదు. ఇటీవల రిటైరైన వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన ఎస్ఐ శ్రీనివాస్ కాలికి శస్త్రచికిత్స కోసం రూ.25 లక్షలు ఖర్చయింది. తనకు రావలసిన పెన్షన్ డబ్బులు రాకపోవడంతో ఆయన అవస్థలు పడుతున్నారు. మరో ఎస్ఐ మూర్తి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ దవాఖానలో డబ్బులు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో అతని కుటుంబ సభ్యుల రోదన వర్ణనాతీతం. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి దాదాపు ఇదే. ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ హెల్త్ స్కీమ్ కింద ఉద్యోగులు, పెన్షనర్లు వారి మూలవేతనంపై 1.5 శాతం చెల్లించాలని నిర్ణయం తీసుకున్నది. దీని ద్వారా రూ.600 కోట్లు ప్రభుత్వ ట్రస్ట్‌కు ప్రతి సంవత్సరం జమ అవుతుంది. కానీ ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.600 కోట్లు విడుదల చేస్తుందా? అనే అనుమానం వారిలో నెలకొన్నది. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా తొలుత ప్రభుత్వం రూ.600 కోట్లు జమ చేసి, ఖర్చయిన తర్వాత మిగిలిన మొత్తాన్ని ఉద్యోగుల నుంచి వసూలు చేసే అవకాశం ఉన్నది. కానీ మొదట ఉద్యోగుల నుంచి వసూలు చేసి, ఆ తర్వాత చేతులు ఎత్తేస్తే ఎలా? వాటి కోసం ధర్నాలు, పోరాటాలు చేయాలా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటేనే ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందుతాయనే విషయం అందరికీ తెలిసినా కాంగ్రెస్ పాలకులకు అర్థం కాకపోవడం బాధాకరం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు రూ.3 లక్షల కోట్లు అప్పు చేసింది. అందులో రిటైర్డ్ ఉద్యోగుల కోసం రూ.10 వేల కోట్లు ఒకేసారి ఇచ్చి ఉంటే ఎన్నో ప్రాణాలు నిలిచేవి. అందాల పోటీల కోసం, మూసీ పునర్జీవం, గాంధీ సరోవర్ పేరిట వేల కోట్లు ఖర్చు చేసే వాళ్లకు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ఇవ్వడానికి మనసు ఎందుకు రావడం లేదో తెలియదు. 'మీకు ఇవ్వడానికి ఏ సంక్షేమ పథకం ఆపాలి' అని ఉద్యోగులను సీఎం అడగడం బెదిరించే ప్రక్రియలో భాగమే. రైతు భరోసా, రైతు రుణమాఫీలో కోత, పెన్షన్ పెంపు, వితంతువుల పెన్షన్, నిరుద్యోగ భృతి, ఉద్యోగులకు పీఆర్సీ వంటి వాటిని ఎగ్గొట్టి మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ పేరిట అవసరం లేని పథకాలు తెచ్చి ఖజానాను, ప్రజల సంపదను కొల్లగొట్టడం తప్ప రెండేండ్లలో చేసిందేమీ లేదు. ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు. పీఆర్సీ జాడే లేదు. అయిదు డీఏలు అందని ద్రాక్ష పండ్లు. సీపీఎస్ రద్దు ఏమైందో తెలియదు. ఒకటవ తారీఖున వేతనం, వేలాది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అందడం లేదు. మూడు నెలలుగా జీతాలు లేవని ప్రశ్నించిన ఆశా కార్యకర్తలపై పోలీస్ నిర్బంధం. చిన్న తరగతి ఉద్యోగుల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చినా ఉన్న జీతాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. స్వీపర్‌కు రూ.2 లక్షల జీతం అని చెప్పి ప్రజల్లో దుష్ప్రచారం చేయడం, రాబోయే రోజుల్లో వేతనాలు పెంచబోమని చెప్పే కుట్రలో భాగమే. రిటైరయ్యాక ఆనందంతో గడపాల్సిన పెన్షనర్లు మానసిక ఆందోళనకు గురై ఇందిరా పార్క్, జిల్లా కలెక్టర్ కార్యాలయం, సచివాలయం వద్ద పదులసార్లు నిరసనలకు దిగడం, అరెస్టులు కావడం ప్రజా పాలనకు పరాకాష్ట. ప్రతి సమస్యకు కేసీఆర్ ప్రభుత్వం కారణమంటూ అసత్య ప్రచారం చేస్తూ తప్పించుకుంటున్న కాంగ్రెస్ పాలకులకు వ్యతిరేకంగా అన్ని వర్గాలు కలిసి పోరాటాలు చేస్తున్నా 'మార్పు' కోసం తపించిన మేధావులు నోరు తెరువకపోవడం దారుణం. కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో రెండుసార్లు పీఆర్సీ, 73 శాతం ఫిట్మెంట్ ఇచ్చారు. సకాలంలో పీఆర్సీ వేసి 5 శాతం ఇంటీరియం రిలీఫ్ ఇచ్చారు. 2014 జూన్ నుంచి 2020 వరకు జీతాలు ఒకటవ తేదీన ఇచ్చిన విషయం తెలిసిందే. ఇతర రాష్ట్రాల ఉద్యోగుల వేతనాల కంటే తెలంగాణ ఉద్యోగుల వేతనాలు ఎక్కువగా ఉండాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశించారు. పెన్షనర్ల వయస్సు పెరుగుతున్నకొద్దీ అవసరాలు తీర్చడానికి పెన్షన్ హెచ్చింపు చేశారు. పీఆర్సీ జాడే లేదని అనుకుంటున్న తరుణంలో విద్యా కమిషన్ రాష్ట్రంలో పీఆర్సీ కమిషన్‌గా మారి ఉపాధ్యాయులకు వేతనాలు తగ్గించాలని, కాం ట్రాక్టు టీచర్ వ్యవస్థనే ఉండాలని, పర్మనెంటు ఉద్యోగులు వద్దని చెప్పడం ఏపీ సీఎం చంద్రబాబునాయుడి సిద్ధాంతాన్ని వల్లించడమే. తెలంగాణ నేలపై జరిగిన సామాజిక ఉద్యమాలను, అనాదిగా ఉన్న అసమానతలను, అర్థం చేసుకొని పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని సిఫారసు చేయాల్సిన కమిషన్.. విద్యాశాఖను నిర్వీర్యం చేసి ఇప్పటికే అందుతున్న వివిధ రకాల విద్యను విద్యార్థులకు అందకుండా సూచనలు చేయడం అమానుషం. ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నేతలతో చర్చించకుండా నివేదిక రూపొందించడం సరికాదు. అంతేకాకుండా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వివిధ వర్గాల ప్రతినిధులపై కమిషన్ ఎదురుదాడికి దిగడం దుర్మార్గం. దేశంలోనే అతి తక్కువ కాలంలో ఎక్కువ వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వంగా రేవంత్‌రెడ్డి పేరు చిరకాలం గుర్తుండిపోతుంది. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత, వాటిని మరిచిపోయి తూతూమంత్రం చర్యలతో ప్రభుత్వ పెద్దలు నటిస్తున్నారు. ప్రభుత్వ బాధ్యతను వివిధ రూపాల్లో నిరంతరం గుర్తు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై ఎదురుదాడికి దిగుతున్నారు. ప్రజల దృష్టిని మరల్చడానికి కొత్త ఎత్తుగడలతో రేవంత్ సర్కార్ ముందుకు వెళ్తున్నది. అక్రమ కేసులు నమోదు చేస్తూ బెదిరించడం సహజ ప్రక్రియగా మారింది. ఈ నేపథ్యంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులు అందరూ కలిసి తమ సమస్యలపై పోరాడే సమయం ఆసన్నమైంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తొడపాశం పెట్టినా, మున్సిపల్ ఎన్నికల్లో చెంపదెబ్బ కొట్టినా తేరుకోని, స్పందించని కాంగ్రెస్ పాలకులు రానున్న రెండున్నరేండ్లు ప్రజా పోరాటాలు ఎదుర్కొనక తప్పదు. తెలంగాణ మట్టిలోనే పోరాడే శక్తి ఉన్నది. త్యాగాల చరిత్ర ఉన్నది. తస్మాత్ జాగ్రత్త.

# ఉద్యమ గాయకుడు మేలన్న కుటుంబానికి చేయూత

**ఆదోని జిల్లా సాధన తరపున 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం.**







**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో 108వ రిలే నిరాహార దీక్ష,ఆదోని జిల్లా సాధనలో భాగస్వామ్యం అయిన గాయకుడు మరణించడం తో ఆయన కుటుంబానికి 5000రూపాయలు ఆర్థిక సహాయం అందించి మేలన్న మృతదేహానికి సంతాపం తెలపడం జరిగింది.కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని ప్రాంతంలో జనాభా కర్నూలు పట్టణనికి ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో దాదాపుగా ప్రభుత్వ వైద్యశాల నందు సరైన వైద్యం అందక ఎన్నో ప్రాణాలు కోల్పోవడం జరిగింది. అందుకే ఏదైతే జిల్లా కేంద్రంగా ఉంటుందో అక్కడ నాణ్యమైన వైద్యం అందుతుందని ప్రజల నమ్మకం కాబట్టి ఆదోని ప్రాంతంలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాలు ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని కేంద్రంగా జిల్లాగా ప్రకటించాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. గతంలో ఎన్నో ప్రాణాలు అంబులెన్స్ లోనే కోల్పోవడం జరిగింది. నిన్నటికి నిన్న హోసూరు గ్రామము నుండి మరుగైన వైద్యం కోసం ఆదోని ప్రభుత్వ వైద్యశాలకు వచ్చినప్పటికీ అక్కడ సరైన వైద్య అందక ఆర్బిట్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు ఎమర్జెన్సీ స్కాన్ చేయలేకపోవడం వల్ల సరైన వైద్యం అందలేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఆదోని జిల్లా ఉద్యమాన్ని తన యొక్క గానంతో ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకుని వచ్చిన గాయకుడు మేలన్న, గుండెపోటు మరణం చాలా విషాదంగా ఆదోని జిల్లా ఉద్యమానికి మిగిల్చింది. కాబట్టి ప్రభుత్వమే దీనికి బాధ్యత వహిస్తూ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం 10 లక్షల వరకు అందించాలని ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీగా కోరుతున్నాము. అదేవిధంగా మా ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాలలో ఖరీదైన ఇంజక్షన్లు ఉన్నప్పటికీ వాటిని వినియోగించకుండా కర్నూలు హాస్పిటల్ కి రిఫర్ చేయడం చాలా బాధాకరం కాబట్టి ప్రభుత్వం చర్యా తీసుకొని వెనువెంటనే ఆదోని జిల్లా ప్రకటించి నాణ్యమైన వైద్యమును, ఉన్నతమైన విద్యాలయాల నిర్మాణం, పరిశ్రమల నిర్మాణం చేపట్టి ఆదోని ప్రాంతంలో వలసల నివారణకు ఒకటే శరణ్యం ఆదోని జిల్లా ప్రకటించాలి. కూటమి ప్రభుత్వం వెంటనే ఆదోని జిల్లా ప్రకటించకపోతే ప్రజల్లో ఉధృతం కాకముందే నిర్ణయం తీసుకొని ఆదోని జిల్లా ప్రకటించాలని కోరుతున్నాం. ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 108వ నిరాహార దీక్షలు బూదెప్ప, రామాంజనేయులు, పిఎస్ వీరేష్, కుమార్ వైయస్సార్ నగర్, వీరేష్ దత్తు, తదితరులు దీక్షలో కూర్చొని మద్దతు తెలిపారు. ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యమ కార్యచరణలో భాగంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు, టీ. వీరేష్, పగడాల కోదండ, వైపి నాగరాజు, గోవిందు, బండారి హనుమంతు, గుమ్మాల బాలస్వామి,రామచంద్రయ్య, సుభాష్ చంద్రబోస్, సుజ్ఞానమ్మ, జగన్, మలిగే రామలింగయ్య తదితరులు పాల్గొని ఈరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అహోబిలంలోఅంగరంగ వైభవంగా ప్రారంభమైన బండలాగుడు పోటీలు





**రుద్రవరం.పల్లె వెలుగు :**

అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం బండలాగుడు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ శాసనసభ్యులు దివంగత గంగుల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థంగా 2005 సంవత్సరం నాటినుండి గంగుల సుదర్శన్ రెడ్డి ప్రారంభించి నేటికీ గంగుల కుటుంబీకులు వంశపారంపరంగా.ొనసాగిస్తున్న బండలాగుడు పోటీలు గంగుల కుటుంబ సభ్యుల సారథ్యంలో నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి , రామతీర్థం పుట్టాలమ్మ మాజీ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి , సీనియర్ నాయకులు. గంగుల సుదర్శన్ రెడ్డి ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ,యువ నాయకులు. గంగుల ఫణి కృష్ణారెడ్డి గంగుల భరత్ కుమార్ రెడ్డి ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధ వీర రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి.4పండ్ల వృషభరాజముల బండలాగుడు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి జత దొర్నిపాడు గ్రామానికి చెందిన వృషభరాజములను నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాలలో నాణ్యమైన విద్యతో సమగ్ర అభివృద్ధికి ప్రతీక -ప్రిన్సిపల్ నాగేశ్వరావు













**6 వ తరగతి అడ్మిషన్లు ప్రవేశాలు కి నోటిఫికేషన్ విడుదల..**

**రుద్రవరం.పల్లె వెలుగు :**

రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్య లో మాత్రమే కాకుండా అన్ని రకాల రంగాల్లో అనగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సామాజిక సేవా రంగాల్లో నిరంతరంగా అద్భుత విజయాలు సాధిస్తూ జిల్లారాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోందని అనడంలో అతి శేయిక్తి లేదు...ని1. విద్యా విజయాలు. ఇటీవల 24-25 లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు(6 నుండి 10 వరకు చదివి )5 మంది (ఎం బి.బి. ఎస్)సీట్లు సాధించి వైద్య విద్యలో ఘనత సాధించారు. అదేవిధంగా ఐఐఐటీ లో 3 సీట్లు సాధించడం ద్వారా జాతీయ స్థాయిలో పాఠశాల విద్యా ప్రమాణాలను చాటారు. చీవీమీ(జాతీయ స్కాలర్ షిప్)స్కాలర్‌షిప్‌లలో 2024లో 8 సీట్లు, 2025లో 4 సీట్లు సాధించి విద్యార్థుల ప్రతిభను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. 2. శాస్త్రీయ & ఇన్నోవేషన్ విజయాలు..సైన్స్ ఫెయిర్‌లలో రాష్ట్ర స్థాయికి మూడు సార్లు, జిల్లా స్థాయిలో ఐదు సార్లు ఎంపిక కావడం పాఠశాల శాస్త్రీయ దృక్పథానికి నిదర్శనం. అదేవిధంగా విద్యార్థులు మూడు ప్రతిభా అవార్డులు సాధించి పాఠశాలకు మరింత గౌరవం తీసుకువచ్చారు. 3. క్రీడా, సాంస్కృతిక లో ప్రతిభ. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా 40 మంది విద్యార్థులు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలకు ఎంపికయ్యారు. లాంగ్వేజ్ ఫెస్టివల్‌లో తెలుగు, ఇంగ్లీష్ విభాగాల్లో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో ఎంపిక కావడం, స్కౌట్ గైడ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు నాలుగు మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం. 1 4.ఆధునిక ల్యాబ్,వృత్తి నైపుణ్యాలు & సామాజిక బాధ్యత. అగ్రికల్చర్ మరియు ఐటీ విభాగాల్లో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలకు కూడా ఎంపికయ్యారు.రాష్ట్ర స్థాయిలో మోనో యాక్షన్ లో మొదటి స్థానం సాధించిన ఘనత..సామాజిక బాధ్యతలో భాగంగా రెండు సార్లు స్వచ్ఛ ఆంధ్రా అవార్డులు సాధించడం పాఠశాల సేవాభావానికి ప్రతీకగా నిలుస్తోంది. 5.సదుపాయాలు & ప్రత్యేకతలుపాఠశాలలో ఆధునిక ల్యాబొరేటరీలు, (ఐ . ఎఫ్.పి )ప్యానెల్స్ తో డిజిటల్ బోధన సౌకర్యం ఉంది. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులపై ప్రత్యేక అకడమిక్ ఫోకస్‌తో, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అర్హత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. లివిద్యార్థుల సర్వాంగ అభివృద్ధి కోసం 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహించబడుతున్నాయి. అదేవిధంగా 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఆధునిక హాస్టల్ సదుపాయం అందుబాటులో ఉంది. రిసల్ట్ విషయంలో 100 శాతం సాధించిన ఘనత కూడా ఉంది. పాఠశాలలో స్కౌట్స్ & గైడ్స్ యూనిట్ సక్రియంగా పనిచేస్తోంది. విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం 4 బస్సులు (ఏపీ.ఎస్.ఆర్.టి.సి)అందుబాటులో ఉన్నాయి. భద్రత, క్రమశిక్షణ కోసం స్టాఫ్ అందరి నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. క్రీడల అభివృద్ధికి అనుకూలంగా విశాలమైన, చక్కని గ్రౌండ్ పాఠశాలలో ఉంది. అటల్ టింకరింగ్ లో అనేక రకాల ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్స్ చేస్తూ ఉన్నారు.ఎస్. వి ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లా స్థాయిలో సైన్ ఫెయిర్ లో మొదటి స్థానం సాధించిన ఘనత...6. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఈ విజయాలన్నీ కూడా మా అధికారులు,స్కూల్ కమిటి,మా ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, గ్రామ పెద్దలు సహకారంతో,పుర ప్రముఖులు,మీడియా మిత్రులు,మరియు విద్యార్థుల కృషి ఫలితంగా సాధ్యమయ్యాయి అని చెప్పవచ్చు..మన పీఎం శ్రీ రుద్రవరం ఆదర్శ పాఠశాల గ్రామీణ ప్రాంతంలోనూ ఉంది, కానీ ఇప్పుడు ఇదొక ప్రపంచ స్థాయి లో మనకి విద్య అందిస్తున్న ఆదర్శ విద్యాసంస్థ గా ఉంది అని చెప్పవచ్చు. అందరూ కలిసి నాకు సహకరిస్తూ ఉన్నందుకు ఇది సాధ్యం అయింది అని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.

# శ్రీ ఆది జగద్గురు రేణుక ఆచార్యుల జయంతోత్సవం







**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ కొటాల.**

**రాష్ట్ర వీరశైవ లింగా కార్పొరేషన్ చైర్పర్సన్ తుల్జాపూర్ స్వప్న**

**ఘనంగా సన్మానించిన పట్టణ జంగం వీరశైవ హక్కుల పోరాట సమితి సభ్యులు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణం నందు శ్రీ ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంత్యోత్సవ 18 వ వార్షికోత్సవము ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ చైర్మెన్ వాసునూరి చంద్రశేఖర్ కొటాల, తులజాపూర్ స్వప్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ / లింగబలిజ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్, చైర్పర్సన్, తెలుగు మహిళ స్టేట్ జనరల్ సెక్రెటరి. ఆదోని పట్టణానికి విచ్చేసిన సందర్భంగా వాళ్లకు ఘనంగా సన్మానించడం జరిగినది ఆంధ్రప్రదేశ్ జంగమ వీరశైవ హక్కుల పోరాట సమితి సమస్యలను ఆదోని ఎమ్మిగనూరు ఆలూరు పత్తికొండ నియోజకవర్గంలో జంగమ వీర సేవలకు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు వాళ్లకు దేవాలయాల నందు అర్చకుల పోస్టులకు జంగమలకు అవకాశం కల్పించాలని అలాగే ప్రభుత్వ నామినేట్ పోస్టులను జంగమ వీరశైవులు స్నానం కల్పించాలని విన్నవించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎండి నటరాజ్ స్వామి గాజుల చంద్ర కన్నె జగదీష్ ఎడవల్లి మంజు సిద్ధప్ప ప్రభు స్వామి, ఎండి సంతోష్ కుమార్ జంగమ వీరశైవ నాయకులు పలువురు పాల్గొనడం జరిగినది.

# విడాకులు ఇవ్వడం లేదని భార్యపై కత్తితో దాడి

**(పల్లె వెలుగు):**



మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో పాటు విడాకులు ఇవ్వడం లేదన్న కోపంతో భార్యపై కత్తితో దాడిచేసిన భర్తను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బంజారాహిల్స్,మార్చి 3: మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో పాటు విడాకులు ఇవ్వడం లేదన్న కోపంతో భార్యపై కత్తితో దాడిచేసిన భర్తను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 14లోని నందినగర్‌లో నివాసం ఉంటున్న వడ్డెమాన్ నిర్మలకు 2009లో వడ్డెమాన్ అడివన్న (45)తో వివాహం జరిగింది. వారికి ముగ్గురు పిల్లలున్నారు. మూడేళ్లుగా ఊర్మిళ అనే మహిళతో అడివన్న వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. తనకు విడాకులు ఇస్తే ఊర్మిళను పెళ్లి చేసుకుంటానంటూ పలుమార్లు భార్య నిర్మలతో గొడవకు దిగడంతో పాటు తీవ్ర పదజాలంతో దూషిస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 18న నిర్మలతో గొడవపడిన అడివన్న అమెపై విచక్షణారహితంగా దాడికి దిగడంతో పాటు కత్తితో దాడి చేశాడు. బాధితురాలు చికిత్స పొంది ఇటీవలే డిశ్చార్జ్ అయింది. పెద్దలు సముదాయించడంతో నిర్మల కేసు పెట్టలేదు. ఇదిలా ఉండగా రెండ్రోజుల క్రితం మరోసారి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన అడివన్న నిర్మలను దూషించడంతో పాటు కడుపులో తన్నాడు. అంతటితో ఆగకుండా మరోసారి కత్తితో బెదిరిస్తూ నిర్మలతో పాటు ఆమె పిల్లలను చంపేస్తానని బెదిరించాడు. విడాకుల కోసం తన భర్త తనపై కత్తితో దాడి చేశాడని, అతడివల్ల తనకు, తనపిల్లలకు ప్రాణహాని ఉందంటూ బాధితురాలు నిర్మల ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుడు అడివన్నపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# జర్నలిస్టుల గోడుపట్టని ప్రభుత్వం



జర్నలిస్టులకు రాజ్యాంగం కల్పించిన పత్రికా స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తున్నది. అక్రెడిటేషన్ కార్డుల విషయంలో కోత పెట్టాలని భావించి గందరగోళానికి తెరతీసింది. జర్నలిస్టులకు రాజ్యాంగం కల్పించిన పత్రికా స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తున్నది. అక్రెడిటేషన్ కార్డుల విషయంలో కోత పెట్టాలని భావించి గందరగోళానికి తెరతీసింది. ఇండ్ల స్థలాల ఊసు లేనే లేదు. సంక్షేమ నిధి ముచ్చట లేదు. తాజాగా జర్నలిస్టుల ఆరోగ్య భద్రతను గాలికి వదిలేసి అక్కసును చాటుకున్నది. అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఉద్దేశపూరిత కోత పెట్టడానికి జీవోల మీద జీవోలు ఇస్తున్నది. అక్రెడిటేషన్ కార్డుల విషయంలో సంబంధిత శాఖామంత్రి, అధికారులక మధ్య పొంతనలేని మాటలు వినిపిస్తున్నాయి. అసలు ఆ శాఖలో ఏం జరుగుతున్నదో ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రభుత్వానికి, జర్నలిస్టుల మధ్య వారధిగా ఉంటూ పరిస్థితిని చక్కబెట్టాల్సిన మీడియా అకాడమీ చైర్మన్ పట్టించుకోవడమేలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం డెస్క్ జర్నలిస్టులు, ఫీల్డు జర్నలిస్టులనే భేదం లేకుండా అర్హులైన అందరినీ జర్నలిస్టులుగా గుర్తించింది. అక్రెటిజేషన్‌లు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు ఆత్మగౌరవంతో ఉండాలని 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చింది. బ్యూరో జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు సైతం 2016 లో అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డెస్క్ జర్నలిస్టులను మొదట్లో వేరు చేసి చూడాలని భావించింది. రెండు కార్డుల విధానానికి తెరతీసింది. బ్యూరో వారికి అక్రెడిటేషన్ కార్డులు, డెస్క్ వారికి మీడియా కార్డులు ఇవ్వాలని జీవో నంబర్ 252 తెచ్చింది. ఆ జీవోకు వ్యతిరేకంగా జర్నలిస్ట్ సంఘాలు 33 జిల్లాల్లో ఆందోళన బాట పట్టడంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. ప్రభుత్వ ప్రతినిధులలు జర్నలిస్టు సంఘాలను పిలిచి చర్చించారు.అందరికీ ఒకే కార్డు విధానం తీసుకువస్తామని సవరణ జీవో 103 ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో మెరుగైన చర్యలు తీసుకున్నది. 2014లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆవిర్భావ సభలో అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పలుహామీలు ఇచ్చారు. సీఎంగా బాధ్యతల చేపట్టిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులను ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈజేహెచ్ఎస్ పేరిట హెల్త్ పాలసీ అమలు చేశారు. కార్పొరేట్ దవాఖానలతోపాటు వెల్‌నెస్ సెంటర్లలో జర్నలిస్టులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఈహెచ్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టి 7.14 లక్షల ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందిస్తున్నట్టు చెప్పుకొచ్చింది. అదికూడా అసంబద్ధంగానే జర్నలిస్టుల హెల్త్‌స్కీమ్ గురించి ప్రస్తావనే చేయలేదు. భవిష్యత్తులో జర్నలిస్టులు ఎక్కడ ఉచిత వైద్యసౌకర్యాన్ని పొందాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది. గత ప్రభుత్వం జర్నలిస్టులకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించింది. ఈ మేరకు జీవో నంబర్ 22 విడుదల చేసింది. ప్రస్తుత ప్రభుత్వం కనీసం ఆ పాలసీకి ప్రీమియం కూడా చెల్లించడంలేదు. ఈహెచ్ఎస్ విధానంతో దాదాపు 25 లక్షల మందికి అందుబాటులోకి వచ్చిన ఉచిత వైద్యసేవలు జేహెచ్ఎస్ ప్రవేశపెడితే జర్నలిస్టుల కుటుంబ సభ్యులు మొత్తంగా కలిపితే రెండు లక్షలు కూడా ఉండరు. వారు ఈ ప్రభుత్వానికి భారమయ్యారా? అనే ప్రశ్న ఇప్పుడు జర్నలిస్టు సమాజాన్ని ఆవేదనకు గురిచేస్తున్నది. జేఎన్‌జే విషయంలో ఇరవై ఏండ్లుగా ఊగిసలాట ఉన్నది. గత ప్రభుత్వం నిజాంపేటలో 332 సర్వే నంబర్‌లోని స్థలాన్ని 2018 లోనే సదరు సొసైటీకి అప్పగించింది. మరొకటి ఇచ్చేందుకు న్యాయపరమైన చిక్కులను ఛేదించి ఇచ్చే దిశగా ఆలోచన చేసింది. ఆలోపే ఎన్నికలు రావడంతో ఆ ప్రక్రియ వెనక్కి వెళ్లింది. కానీ ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడంలేదు. ఆటో డ్రైవర్లు, హోంగార్డులు సహా జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా సొమ్మును సైతం చెల్లించడానికి కాంగ్రెస్ పాకులకు చేతులు రావడం లేదు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన రూ.42 కోట్ల సంక్షేమ నిధితోనే ప్రస్తుత మీడియా అకాడమీ నెట్టుకొస్తున్నది. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆధునిక పాఠ్యంశాలను తయారు చేయించారు. పుస్తకాలు ముద్రించారు. ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ నామమాత్రంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. తన పదవిని మరో రెండేండ్లపాటు రెన్యూవల్ చేసుకునే విషయంలో ఉన్న ఆసక్తి.. జర్నలిస్టుల సమస్యల పరిష్కార విషయంలో చూపించడం లేదనే పాత్రికేయులు ఆగ్రహం వ్యక్తంచేస్తు న్నారు. జర్నలిస్టుల మధ్య వివక్ష చూపించే విధానాలను విడనాడాలని సూచిస్తున్నారు. మీడియాలో పని చేస్తున్న ఫీల్డ్ రిపోర్టర్లను తప్పా మిగితావారిని జర్నలిస్టులుగా గుర్తించేందుకు నిరాకరించడమే ఆయన తత్వానికి నిదర్శనమని మీడియా లోకం కోడై కూస్తున్నది. తెలంగాణ స్వయం పాలనలో జర్నలిస్టులకు జరిగే అవమానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ టీయూడబ్ల్యూజే అంగీకరించబోదు. జర్నలిస్టుల ఆత్మగౌరవం కోసం పోరాడుతాం. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వం గుర్తింపునివ్వాలి. హెల్త్ కార్డులు సహా సంక్షేమ ఫలాలు అందరికీ అందించాలి.ఈ మేరకు జీవో నంబర్ 22 విడుదల చేసింది. ప్రస్తుత ప్రభుత్వం కనీసం ఆ పాలసీకి ప్రీమియం కూడా చెల్లించడంలేదు. ఈహెచ్ఎస్ విధానంతో దాదాపు 25 లక్షల మందికి అందుబాటులోకి వచ్చిన ఉచిత వైద్యసేవలు జేహెచ్ఎస్ ప్రవేశపెడితే జర్నలిస్టుల కుటుంబ సభ్యులు మొత్తంగా కలిపితే రెండు లక్షలు కూడా ఉండరు. వారు ఈ ప్రభుత్వానికి భారమయ్యారా? అనే ప్రశ్న ఇప్పుడు జర్నలిస్టు సమాజాన్ని ఆవేదనకు గురిచేస్తున్నది. జేఎన్‌జే విషయంలో ఇరవై ఏండ్లుగా ఊగిసలాట ఉన్నది. గత ప్రభుత్వం నిజాంపేటలో 332 సర్వే నంబర్‌లోని స్థలాన్ని 2018 లోనే సదరు సొసైటీకి అప్పగించింది. మరొకటి ఇచ్చేందుకు న్యాయపరమైన చిక్కులను ఛేదించి ఇచ్చే దిశగా ఆలోచన చేసింది. ఆలోపే ఎన్నికలు రావడంతో ఆ ప్రక్రియ వెనక్కి వెళ్లింది. కానీ ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడంలేదు. ఆటో డ్రైవర్లు, హోంగార్డులు సహా జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా సొమ్మును సైతం చెల్లించడానికి కాంగ్రెస్ పాకులకు చేతులు రావడం లేదు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన రూ.42 కోట్ల సంక్షేమ నిధితోనే ప్రస్తుత మీడియా అకాడమీ నెట్టుకొస్తున్నది. జర్నలిస్టుల ఆత్మగౌరవం కోసం పోరాడుతాం. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వం గుర్తింపునివ్వాలి. హెల్త్ కార్డులు సహా సంక్షేమ ఫలాలు అందరికీ అందించాలి.ఈ మేరకు జీవో నంబర్ 22 విడుదల చేసింది. ప్రస్తుత ప్రభుత్వం కనీసం ఆ పాలసీకి ప్రీమియం కూడా చెల్లించడంలేదు.

# అవినీతి.. అరాచకం.. కాంగ్రెస్ జోడెడ్లు

## -గులాబీ జెండాపైనే ప్రజల విశ్వాసం



**పల్లె వెలుగు మార్చి 3**

కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగితే అవినీతి, అరాచకమే కాంగ్రెస్‌కు జోడెడ్లుగా మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో పసికందు మరణం, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేశ్ లాకప్‌డెత్, ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇండ్ల కూల్చివేత ఘటనలు కాంగ్రెస్ అరాచకపర్వానికి తిరుగులేని సాక్ష్యాలని ధ్వజమెత్తారు. మూడు మున్సిపల్‌కౌన్సిలర్లకు సన్మానం. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కనుమరుగై అరాచకాలు తెరపైకి వచ్చినయ్. ఆ పార్టీ నాయకులు అధికారం అండతో రెచ్చిపోతున్నరు. నాడు డబుల్ బెడ్రూమ్‌లు ఎలా కట్టాలి? పల్లె ప్రకృతివనాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి? వైకుంఠధామం ఏచోట నిర్మించాలి? ఇంటింటికీ నల్లా నీళ్లు ఎట్లివ్వాలి? అని కేసీఆర్ ఆలోచిస్తే.. ఉన్నవాటిని ఎట్లా తగులబెట్టాలి? నిర్మించిన కట్టడాలను ఎట్లా కూలగొట్టాలి? పేదలను ఏవిధంగా కాల్చుకుతినాలా? అని కాంగ్రెస్ పెద్దలు ఆలోచిస్తున్నరు.-కేటీఆర్ కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగితే అవినీతి, అరాచకమే కాంగ్రెస్‌కు జోడెడ్లుగా మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో పసికందు మరణం, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేశ్ లాకప్‌డెత్, ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇండ్ల కూల్చివేత ఘటనలు కాంగ్రెస్ అరాచకపర్వానికి తిరుగులేని సాక్ష్యాలని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరిట ఆశలు రేకెత్తించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత పేదల ఆవాసాలను కూల్చి వారి బతుకులను రోడ్డున పడేస్తున్నదని విమర్శించారు. మొన్నటిదాకా నివాసాలతో కళకళలాడిన ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల, ఇప్పుడు మిగిలిన మొండి గోడలతో గాజాను తలపిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఛిద్రమైన పేదల బతుకులే కాంగ్రెస్ పాలనా వైఫల్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. అలంపూర్ నియోజకవర్గపరిధిలోని అలంపూర్, గద్వాల, ఐజ మున్సిపాలిటీల్లో గెలిచిన బీఆర్ఎస్ కౌన్సిలర్లకు శుక్రవారం తెలంగాణ భవన్‌లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరై మున్సిపల్ ఎన్నికల విజేతలను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా నడిగడ్డలో గులాబీ జెండా ఎగురడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా అలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు పలుకడం విశేషమని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్, గద్వాలలో విజయం సాధించామని గుర్తుచేశారు. మొన్న సర్పంచ్, నిన్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘనసీయ విజయాలు నమోదు చేశారని గుర్తుచేశారు. నడిగడ్డ ప్రజాతీర్పు రాష్ట్రమంతటికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు అంకితభావంతో పనిచేయడంతోనే బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించిందని స్పష్టంచేశారు. వారిద్దరు నాయకులు మున్ముందు ఇదే విధానంలో పార్టీని ముందుకుతీసుకెళ్లాలని సూచించారు. నిజాయితీ కలిగిన మోసగాడు రేవంత్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడని ఎద్దేవా చేశారు. గతంలో చెప్పినట్టుగానే అధికారపీఠమెక్కి ఓట్లేసిన ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. మొన్న గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్లు ఇచ్చే సత్తా తెలంగాణకు ఉన్నదని నిస్సిగ్గుగా ప్రకటించారని చెప్పారు. ఇప్పుడు ఆ కోట్ల కోసమే దోపిడీకి తెరలేపారని మండిపడ్డారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఘోరీకట్టి ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. హస్తంపార్టీ రెండేండ్ల పాలనలో ఏ ఒక్కరికీ మేలు జరుగలేదు కానీ అన్ని వర్గాలను దగా చేస్తున్నదని విమర్శించారు. అదునుకు రైతుబంధు ఇవ్వకుండా, సకాలంలో ఎరువులు సరఫరా చేయకుండా రైతులను ఇబ్బందులపాల్జేస్తున్నదని దుయ్యబట్టారు. యూరియాను షాపుల్లో అందుబాటులో ఉంచకుండా యాప్‌ల పేరిట అన్నదాతలను అరిగోసపెడుతున్నదని దుమ్మెత్తి పోశారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోయిందని, అందుకే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేందుకు ఆ పార్టీ అడ్డదారులు తొక్కిందని విమర్శించారు. ప్రలోభాలపై అప్రమత్తంగా ఉండాలి.. మరో రెండేండ్ల తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని కేటీఆర్ పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ గెలిచిన ప్రాంతాలకు కాంగ్రెస్ సర్కార్ నిధులు మంజూరు చేసే అవకాశం లేదని, ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన కౌన్సిలర్లు ఆచితూచి వ్యవహరించాలని ఉద్బోధించారు. అధికార కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. అందుబాటులో ఉన్న నిధులతోనే శక్తిమేరకు హామీలు నెరవేర్చే ప్రయత్నం చేయాలని కోరారు. అంతేగాని పార్టీ నుంచి ఫిరాయించి ప్రజాతీర్పును అపహాస్యం చేయవద్దని చెప్పారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత మిగిలిన మూడేండ్ల పాలనలో మున్సిపాలిటీలకు నిధుల వరద పారించి బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సలీం, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, అలంపూర్ మున్సిపల్ చైర్మన్ జయ రాముడు, వైస్ చైర్మన్ విక్రమ్, ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేశ్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు పాల్గొన్నారు. ఇసుక దోపిడీకే చెక్‌డ్యామ్‌ల పేల్చివేత.. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇసుక దోపిడీ కోసం చెక్‌డ్యామ్‌లను సైతం పేల్చివేసేందుకు కాంగ్రెస్ పాలకులు వెనుకాడటం లేదని కేటీఆర్ మండి పడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో భవన నిర్మాణం కోసం ఓ కాంగ్రెస్ సర్పంచ్ పల్లెప్రకృతివనంలోని 200 పచ్చని చెట్లను నరికివేయడం దుర్మార్గమని మండిపడ్డారు. కుమ్మెర మల్లన్న జాతరలో కాంగ్రెస్ నేతల అరాచకానికి రెండునెలల పసికందు బలైపోయిందని, బాధ్యులపై కేసులు నమోదు చేయకపోవడం శోచనీయమని వాపోయారు.

# డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికడదాం







**యువత భవిష్యత్తును కాపాడుదాం**

**ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం**

**విజయవాడ పల్లె వెలుగు మార్చి 3**

ఆంధ్రప్రదేశ్ లో రోజు రోజుకు పెరుగుతున్న డ్రగ్స్, గంజాయి మాఫియాను కట్టడి చేసేందుకు ప్రభుత్వం మరియు పౌరులు కృషి చేయాలని, యువత భవిష్యత్తును కాపాడాలని ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. మంగళవారం విజయవాడల మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం నాల్గవ అంతస్తులో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్ పెద్దలను వేదిక పైకి ఆహ్వానించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీదేవి తీర్మానం ప్రవేశపెట్టారు. వందన సమర్పణ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె. ప్రసన్న కుమార్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు, సామాజిక న్యాయ సంక్షేమ ఛైర్మన్ బాల కోటయ్య, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఐద్వా జాతీయ నాయకులు డి. రమాదేవి, కామ్రేడ్ జిఆర్కె పోలవరపు సాంస్కృతిక వేదిక కన్వీనర్ గోళ్ల నారాయణరావు, డాక్టర్ ఎం. సూర్యనారాయణ కాకినాడ జెవివి, ముస్లిం మైనార్టీ నాయకులు గుల్మా, సిద్ధార్థ కళాశాల రిటైర్ లెక్చరర్ బాలాంత్రపు ప్రసూన, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ కుమార్, చీఖీ×ఔ రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని, జన శిక్షణ సంస్థ డైరెక్టర్ పూర్ణిమ, అరవింద్ స్కూల్ డైరెక్టర్ ఇంద్రాణి, విజ్ఞాన భారతి స్కూల్ డైరెక్టర్ కె. శేషాద్రిరావు, సామాజిక వేత్త కె.వసుంధర, మ్యాథ్స్ ప్రొఫెసర్ లెనిన్ బాబు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు ఐ. రాజేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, ఎఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు లంక గోవిందరాజు, ౹ూఔ నాయకులు పద్మ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మల్యాద్రి, ఆక్వా డెవిల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. రామకృష్ణ, టీచర్స్ రత్నాకమల్, పద్మ, ఎం.బి.వి.కె బాధ్యులు పిన్నమనేని మురళి కృష్ణ, స్వరుపరాణి, జర్నలిస్ట్ నాయకులు ఎస్. వెంకట్రావు, పౌర సంక్షేమ సంఘం నాయకులు పున్నారావు, రిటైర్ ప్రిన్సిపాల్ సాంబిరెడ్డి, ప్రజారోగ్య వేదిక నాయకులు విజయ్ ప్రకాష్, ప్రైవేటు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ ఎం. సూర్యారావు, జాషువా సాంస్కృతిక వేదిక నాయకులు గుండు నారాయణరావు, విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్, రజక వృత్తిదారుల సంఘం నాయకులు ఎం. భాస్కరయ్య, +వీూ రాష్ట్ర కార్యదర్శి పి. వెంకట్రావు, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మదుసుదన్, కాంతారావు, మత్స్యకారుల సంఘం నాయకులు కొల్లటి శ్రీను, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ బాధ్యులు లక్ష్మయ్య, సామాజిక కార్యకర్త సంజీవ్, జెవివి నాయకులు రవి, శ్రీనివాస్, షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ నాయకులు కిరణ్, లైబ్రరీయన్ జెఎసి నాయకులు జగదీష్, కోచ్ యుగంధర్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము, నాయకులు శివ, బాసవ, కృష్ణ, లక్ష్మణ్, పిఎన్ఎం నాయకులు కవి,అప్పన్న ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వరరావు, కుమార్ స్వామి, షణ్ముఖ్, ఐద్వా నాయకులు సుధ, షకిల తదితర పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుందని, ముఖ్యంగా యువత డ్రగ్స్, గంజాయికి బానిసలై తమ జీవితాలను, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో యువతలో నేర ప్రవృత్తి పెరిగిందని.. ఇందులో టీనేజ్ యువతే ఎక్కువగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓ అధ్యయనం ప్రకారం 12.9 ఏళ్లకే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. స్కూల్, కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ ఎక్కడ పడితే అక్కడే విచ్చలవిడిగా చాక్లెట్, బిస్కెట్, టాబ్లెట్స్ రూపంలో విక్రయించి తమ లాభాలు కోసం యువతను నాశనం చేస్తున్నారు. ఈ గంజాయి మాఫియా కొంతమంది నిరుద్యోగ యువతను సాదానంగా వాడుకొంటున్నారు. రెండు నెలలు క్రితం నెల్లూరులో గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన పాపానికి పెంచలయ్య అనే యువజన నాయకుడిని అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఇది జరిగిన నెలలోపే నెల్లూరు జిల్లా కావలికి చెందిన 12 ఏళ్ల చిన్నరి స్కూల్ కు పోతుంటే గంజాయి బ్యాచ్ కిడ్నాప్ చేసి అత్యాచారం చేస్తే వారం రోజుల పాటు ఆస్పత్రిలో పోరాడి చనిపోయింది. మదనపల్లిలో ఏడేళ్ల అభంశుభం తెలియని పసిపాపను ఏ విధంగా చంపేశారో మీడియా ద్వారా చూశాం. నిజామాబాద్ కు చెందిన ఎక్సైజ్ పోలీస్ కానిస్టేబుల్ సౌమ్య అనే మహిళను అత్యంత దారుణంగా యాక్సిడెంట్ చేసి చంపేశారు. ఇటీవల కాలంలో మహిళల పై అత్యాచారాలు, పసిపిల్లలపై లైంగిక దాడులు వంటి ఘోర సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సమస్యను అత్యవసరంగా అరికట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉంది. ముఖ్యంగా ప్రభుత్వాల పైన ఉంది. ఇటీవల ఈగల్ విభాగం ప్రకటించిన నివేదికలు సైతం ఆందోళనలు కల్గిస్తున్నాయి. ఒక్క సంవత్సరంలోనే 1836 కేసులు నమోదు చేశారు అంటేనే పరిస్థితి తీవ్రత అర్థం అవుతుంది. గత బడ్జెట్ లో డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం అంటు నవోదయ కార్యక్రమానికి 10 కోట్లు కేటాయించేవారు ఈ సంవత్సరం బడ్జెట్ లో అది కూడా చూపించకుండా హోంశాఖ, ఆరోగ్య శాఖకు కేటాయించిన దాంట్లోనే సర్దుబాటు చేస్తారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్స్ రిడక్షన్ ప్రోగ్రాం కూడా డ్రగ్స్ గంజాయి రవాణాను అడ్డుకోవడం లేదు. డ్రగ్స్ మాఫియాను నిర్మూలించేందుకు నిస్పక్షపాతంగా కఠిన చట్టాలు అమలు చేయాలని కోరుతున్నాము. విద్యాసంస్థల వద్ద ప్రత్యేక నిఘా, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాము. రిహాబిలిటేషన్ కేంద్రాల బలోపేతం చేయాలి. యువతే దేశ భవిష్యత్తు అనే భావనతో సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాము. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని మీ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరుతున్నాము. డిమాండ్స్.. 1. వివిధ రాజకీయ పార్టీలో ఉండే గంజాయి మాఫియాను తమ పార్టీల నుంచి బహిష్కరించాలి. 2. గంజాయి సాగు, రవాణా, వాడకం పై దృష్టి పెట్టి రాజకీయాలకు అతీతంగా అసలైన మాఫియాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి 3. రిహాబిలిటేషన్, డీ-అడిక్షన్ సెంటర్ల పెంచాలి. దీనికి నిధులు కేటాయించి ఖర్చు చేయాలి. యువతకు ప్రత్యమ్నాయ ఉపాధి చూపాలి. 4. డ్రగ్స్ గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడేవారికి రక్షణ కల్పించాలి.

# ములుగు జిల్లా ఇంచర్ల గ్రామ రైతుల ఆవేదన

## ఎర్రి గట్టమ్మ భూములపై అనిశ్చితి







**ఆయిల్ ఫామ్ కంపెనీ నిర్మాణం పై స్పష్టమైన గడువు ప్రకటించాలి.**

**హామీ ఇచ్చిన 20 గుంటల భూమి వివరాలు వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేయాలి.**

**కంపెనీ నిర్మాణం జరగనట్లయితే తమ భూములను తిరిగి అప్పగించాలి.**

**తమ భూములను ఇతరులకు పంచిపెట్టే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.**

**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 03**

తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాకు చెందిన ఇంచర్ల గ్రామ రెవెన్యూ పరిధిలో ఎర్రి గట్టమ్మ వద్ద ఉన్న సర్వే నెంబర్లు 28, 29లో గల 12 ఎకరాల భూమి విషయంలో పదిమంది రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల వివరాల ప్రకారం, గత 25 సంవత్సరాలుగా వారు తీవ్ర కష్టనష్టాలకు గురై, అడవిలా ఉన్న భూమిని చదును చేసి సాగులోకి తీసుకువచ్చారు. పుట్టలు, రాళ్లు, పొదలు తొలగించి, పాములుతేళ్లను ఎదుర్కొంటూ శ్రమించి ఈ భూమిని పంటల కోసం అనువుగా మార్చుకున్నామని వారు తెలిపారు. 2004 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలో ములుగు ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ప్రాంగణంలో పట్టాలు పంపిణీ చేసినట్లు రైతులు పేర్కొన్నారు. అప్పటి నుండి ప్రభుత్వ రైతు పథకాలైన రైతు బంధు మరియు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాల లబ్ధి పొందుతున్నామని తెలిపారు. బ్యాంకు క్రాప్ లోన్లు కూడా పొందుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై నమ్మకంతో తమ కుటుంబాల ఆడబిడ్డలకు పసుపు కుంకుమల కింద భూమిని రాసి ఇచ్చామని రైతులు తెలిపారు. తాము ఎలాంటి లంచాలు ఇవ్వకుండా చట్టబద్ధంగా భూమి పొందినవారమని, తమతో పాటు పట్టాలు పొందిన ఇతరులు తమ భూములు వదిలి తమ భూములపై కన్నేశారని ఆరోపించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎర్రి గట్టమ్మ వద్ద ఆయిల్ ఫామ్ కంపెనీ నిర్మిస్తామని ప్రకటించింది. ఈ ప్రకటనను మంత్రి సీతక్క , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో చేసినట్లు రైతులు తెలిపారు. అయితే ఇప్పటివరకు బడ్జెట్ విడుదల చేయకపోయినా శిలాఫలకం ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. భూమి నిర్వాసితులకు 20 గుంటల భూమి మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని, పంచాయతీ ఎన్నికల ముందు 20 గుంటల ప్రొసీడింగ్ కాపీలు అందజేశారని రైతులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఆ వివరాలు ఆన్లైన్‌లో నమోదు కాలేదని, దీంతో రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆగ్రహంతో కొందరు రైతులు భూముల్లో ఏర్పాటు చేసిన స్తంభాలు తొలగించినట్లు సమాచారం. ఇదే సమయంలో మేడారం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గుడి ప్రాంగణంలోని వ్యాపారుల గుడారాలు తొలగించడంతో స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ లబ్ధిదారులకు ఎర్రి గట్టమ్మ వద్ద ఇళ్ల స్థలాలు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో రైతుల్లో మరింత అనుమానం పెరిగిందని వారు అంటున్నారు.ములుగు జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆయిల్ ఫామ్ కంపెనీ పై స్పష్టత ఇవ్వాలని, రైతుల జీవనోపాధి మరియు హక్కులను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# దేశంలో కాంగ్రెస్ అవినీతి చరిత్రకు నూరేళ్లు

**పల్లె వెలుగు మార్చి 3**

ఆ సరికి ధనికవర్గం, విద్యాధిక వర్గం, కులీన వర్గం ఒకటి తగినంత ఉన్నది. వారిలో కొందరు బ్రిటిష్ వలస పాలకుల ప్రాపకంతో లాభపడుతుండగా, కొందరు ముందుచూపుతో కాంగ్రెస్‌లో చేరారు. పదేండ్లపాటు అధికారం లేనితనంతో ఆవురావురంటున్న కాంగ్రెస్ వారు ఇప్పుడు అవినీతితో విజృంభిస్తున్నారు. గెలిచిన కొత్తలోనే మొదలైన అవినీతి వీరవిహారం రోజులు గడిచేకొద్దీ అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నది. వారి విచ్చలవిడి తనానికి మరొకటి తోడవుతున్నది. తిరిగి గెలువగలమో లేదోనన్న భయం. కనుక దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి.. అనే సైకాలజీ పై నుంచి కింది వరకు అందరికీ ఆవహించిపోయింది. ఢిల్లీకి కూడానా? కాదనటం కష్టమవుతున్నది. కాంగ్రెస్ అవినీతి చరిత్ర కొత్తది కాదు. ఇప్పుడు తెలంగాణతో మొదలయినది అంతకన్నా కాదు. ఇక్కడ మనం ప్రస్తుతం చూస్తున్నది ఆ పార్టీ సుదీర్ఘ చరిత్రకు కొనసాగింపు మాత్రమే. కాలం చాలా గడిచిపోయింది, చరిత్రలు చదివే అలవాటు కొత్త తరాలకు లేకుండా పోయింది గానీ, ఇందుకు సంబంధించిన మూడు ఉదంతాలను చెప్తే ఎవరైనా, (బహుశా కాంగ్రెస్ వారు కూడా) నిర్ఘాంతపోక తప్పదు. ఒకసారి 1920లలోకి వెళదాం. అది ఎప్పటిమాట! ఆ పార్టీ నాయకుల అవినీతి, అక్రమాలను గమనించిన రాజగోపాలాచారి, జైళ్లలో ఉండవలసిన వారు బయటా, బయట ఉండవలసిన వారు జైళ్లలో ఉన్నారని అన్నారు. ఇది నమ్మశక్యం కాని మాట. అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం రావడం సంగతి అట్లుంచి ఇంకా స్వాతంత్ర్యోద్యమమైనా పూర్తి బలం పుంజుకోలేదు. మరి అవినీతి, అక్రమాలకు పాల్పడింది ఎవరు? దేశంలో ఆ సరికి ధనికవర్గం, విద్యాధిక వర్గం, కులీన వర్గం ఒకటి తగినంత ఉన్నది. వారిలో కొందరు బ్రిటిష్ వలస పాలకుల ప్రాపకంతో లాభపడుతుండగా, కొందరు ముందుచూపుతో కాంగ్రెస్‌లో చేరారు. అయినప్పటికీ వారిలో స్వప్రయోజనాలను వదలుకోలేని కొందరు తమ అక్రమ మార్గాలను వదలుకోలేదు. మరొకవైపు ఎందరో స్వాతంత్ర్య సాధన కోసం ఆందోళనలు సాగిస్తూ జైళ్ల పాలవుతున్నారు. గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి 1915లో తిరిగి వచ్చి ఉద్యమానికి నాయకత్వం వహించి అప్పటికి కొన్ని సంవత్సరాలు గడిచింది. అటువంటి పరిణామాల మధ్య కూడా కొందరి అనైతికతను గమనించి బాధపడినందువల్లనే రాజాజీ అంతటివారు తీవ్రంగా మాట్లాడారు. కానీ కాంగ్రెస్‌వాదుల్లో కొందరి తీరు మరొక పదేండ్లు గడిచినా మారకపోవడమే గాక మరింత పెరిగింది. ఇప్పుడు గుర్తుచేసుకునే రెండవ ఉదంతాన్ని చూసి మరింత ఆశ్చర్యం కలుగుతుంది. స్వాతంత్ర్యోద్యమ ఒత్తిడితో బ్రిటిష్ ప్రభుత్వం 1935లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ ప్రకటించింది. దాని ప్రకారం దేశంలోని వివిధ ప్రాంతాలకు స్వయంప్రతిపత్తి, పరిమితమైన స్వయంపాలన అన్నవి ముఖ్యమైనవి. అనగా, ప్రాంతాల్లో అధికారానికి వచ్చే పార్టీలు, నాయకులు, వర్గాలు ఏదో ఒక మేరకు తమ అధికారాన్ని చలాయించే అవకాశమన్నమాట. అది మామూలు అవకాశం కాదు. పైగా మొదటిసారి వస్తున్నది. అందువల్ల, ఆ చట్టం ప్రకారం మొదటి ఎన్నికలు 1937లో జరిగినప్పుడు, వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలిచి తీరాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించుకుంది. ఉద్యమపార్టీ అయినందున యథాతథంగా కాంగ్రెస్ విజయంపై ఎవరికీ సందేహాలు అక్కరలేదు. కానీ, సాధారణ విజయం గాక, ఘనవిజయం సాధించాలన్నది అప్పుడు కాంగ్రెస్ కోశాధికారిగా ఉండిన వల్లభ్‌భాయ్‌పటేల్ పట్టుదల. అందుకోసం ఆయన ఒక సాధనంగా ధన బలాన్ని ఉపయోగించే ప్రణాళికను రచించారు. ధనవంతుల నుంచి ధన సేకరణ ఆరంభించారు. ధన సేకరణ, ఎన్నికల్లో వినియోగం నీతివంతమైనవి కావని భావించిన గాంధీజీ, ఆ పద్ధతిని స్పష్టంగా వ్యతిరేకించారు. ప్రజాభిప్రాయంపై మాత్రమే ఆధారపడాలని చెప్పారు. కానీ పటేల్ లెక్కచేయలేదు.ఆ విధంగా, భారతదేశ చరిత్రలో ఎన్నికల్లో గెలిచేందుకు ధనవంతుల నుంచి ధన సేకరణ, ఎన్నికల్లో వినియోగం అనే అవినీతి మార్గానికి స్వాతంత్ర్యం కన్నా ముందే శ్రీకారం జరిగింది. ఫ్పుడు మూడవది చూద్దాము. 1937 తర్వాత పదేండ్లకు 1947లో దేశం స్వతంత్రమైంది. తర్వాత ఐదేండ్లకు 1951-52లో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలకు ముందు గల మధ్యంతర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండినప్పుడు అవినీతి పెచ్చు పెరిగిపోయింది. అప్పుడు ఉపరాష్ట్రపతిగా ఉండిన సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూకు ఒక హెచ్చరిక చేశారు. అవినీతిని అరికట్టనట్టయితే, ప్రజల్లో అప్పటికే మొదలైన వ్యతిరేకత వల్ల కొంత వెనుక ముందులుగానైనా కాంగ్రెస్‌కు సమస్యలు తప్పవని. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికల తర్వాత 1957లో



రెండవ ఎన్నికలు వచ్చే సరికే కాంగ్రెస్ పలు రాష్ట్రాల్లో మెజారిటీని, కేరళలో అధికారాన్ని కోల్పోయింది. అందుకు గల ముఖ్య కారణాల్లో అవినీతి ఒకటి. ఇంకా తర్వాతి అవినీతి చరిత్రలోకి, వ్యతిరేక ఉద్యమాల్లోకి ఇక్కడ వెళ్లనక్కరలేదు గానీ, ఒకటి గుర్తుచేసుకోవాలి. స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని గాంధీజీ అభిప్రాయపడటానికి అవినీతి కూడా ఒక కారణమేమో తెలియదు గానీ, అయి ఉంటే ఆశ్చర్యపడనక్కరలేదు. తను అటువంటి నైతికతలకు ప్రాధాన్యత ఇచ్చేవారు గనుక. యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ ప్రకటించిన ఏడు సామాజిక పాపాలులో కష్టం లేని సంపాదన మొట్టమొదటిది కాగా, సూత్రబద్ధత లేని రాజకీయం ఏడవది కావటం గమనించదగ్గది. ఆయన ఈ ఏడు పాపాలను ప్రకటించింది ఎప్పుడో తెలుసా? 1925లో ! అనగా ఇంచుమించు మనం పైన చెప్పుకొన్నట్టుగా రాజాజీ వ్యాఖ్యలు చేసిన సమయంలోనన్నమాట. ఇటీవలికి వస్తే ఆ పార్టీ కేంద్రంలో 2014లో అధికారం కోల్పోవటానికి ఒక ముఖ్య కారణం అవినీతి కుంభకోణాలు. కాంగ్రెస్ అవినీతి రికార్డ్ గురించి ఇంతకన్నా చెప్పుకోవలసిన అవసరం లేదు. వారి అవినీతి కథలు ఆరంభ దశలోనే ఆ విధంగా ఉండగా, ఆ తర్వాతి దశలు భారతదేశపు వర్తమాన తరాలు చూస్తున్నవే అయినందున ఆ వివరణలు అంతకన్నా అవసరంలేదు. ఇదే సంప్రదాయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ సాగింది. వారిని పంది కొక్కులు అని ఎన్టీఆర్ అభివర్ణించారు. ప్రజామోదంతో అధికారం నుంచి కూలదోశారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణలో రెండుసార్లు చిత్తయ్యి, గతంలో వలె అవినీతి సంపాదనలు లేక పదేండ్లపాటు ఆవురావురంటుండిన వారికి ఇప్పుడు ఒక అవకాశం లభించింది. దానితో గత పదేండ్ల కరువుదీరా ఇప్పుడు విజృంభిస్తున్నారు. తమ వందేండ్ల (1925-2025) సంప్రదాయానికి మెరుగులు దిద్దుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకుల అవినీతి అన్ని స్థాయిల్లో విచ్చలవిడిగా సాగుతున్నదన్నది సర్వసాధారణంగా వినవస్తున్నమాట. అధికార యంత్రాంగం గురించి సరేసరి. మామూలుగానే భూములు, స్థలాలు ఖరీదైనవి కాగా, వాటి ధరలు 2014 నుంచి పెరిగాయి. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో భూముల కబ్జాలు మొదటి స్థానంలో నిలుస్తున్నాయి. వ్యక్తిగతంగా ఆక్రమించటం ప్రభుత్వ భూములను వక్ఫ్ భూములు, పోరంబోకులు, గ్రామకంఠాలు, జలాశయ స్థలాలు, భూదాన భూములు, అసైన్డ్ భూములను ఏదో ఒక పేరిట కాజేయటం జరుగుతున్నట్టు నిత్యం వార్తలు వెలువడుతున్నాయి. పరిశ్రమల కోసమని, సుందరీకరణ అని, గాంధీ సరోవర్ ప్రాజెక్టు అని సాగుతున్న అరాచకానికి హైదరాబాద్ నగరం నుంచి లగచర్ల వంటి గిరిజన గ్రామాల వరకు పేదలు బలికావడం అంతులేకుండా సాగుతున్నది. హైడ్రా అరాచకాలకు కోర్టులను కూడా నిలువరించలేకపోతున్నాయి. అవినీతి ఆదాయాన్నిబాగా తెచ్చిపెట్టే వాటిలో భూములు, స్థలాలది మొదటి స్థానం కాగా, ప్రాజెక్టులు, టెండర్లు, కాంట్రాక్టులు, బిల్లుల చెల్లింపులది రెండవ స్థానం, గనులది మూడవ స్థానం అయినట్టు కనిపిస్తున్నది. ఇందుకు సంబంధించిన ఆరోపణలపై స్పందనలు, విచారణలు ఉండవు. అడిగేవారు లేరు. ప్రజలకు తమ నిత్య జీవిత సమస్యలతో సంఘర్షించేందుకే సరిపోతున్నది. అవినీతి ప్రభావాలకు గురవుతున్నా చేయగలిగిందేమిటో వారికి బోధపడని స్థితి. కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వానికి ఇక్కడి అధికారం వల్ల లభించే ఫలాలను అనుభవిస్తూ, తమ అధికార రాహిత్యంలో దిక్కుతోచక కొట్టుమిట్టాడటం మినహా మరొక స్పృహ ఉన్నట్టే తోచదు. ఆ విధంగా రాష్ట్ర కాంగ్రెస్‌ది గత రెండేండ్లుగా ఆట విడుపుగా మారింది. ఢిల్లీ నాయకత్వపు నిస్సహాయత, బలహీనతలు వీరికి పూర్తిగా కలిసివస్తున్నాయి. ఆ పరిస్థితి రాగల మూడేండ్ల కాలంలోనూ మారగల అవకాశాలు కనిపించడంలేదు. కనుక, ఆ తర్వాత ఏది ఎట్లా జరిగినా ఈ ఐదేండ్లపాటు మాత్రం గత పదేండ్ల కరువుదీరా దోచటమనే తీర్మానం జరిగిపోయినట్టున్నది.ఆ ఎన్నికలకు ముందు గల మధ్యంతర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండినప్పుడు అవినీతి పెచ్చు పెరిగిపోయింది. అప్పుడు ఉపరాష్ట్రపతిగా ఉండిన సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూకు ఒక హెచ్చరిక చేశారు. అవినీతిని అరికట్టనట్టయితే, ప్రజల్లో అప్పటికే మొదలైన వ్యతిరేకత వల్ల కొంత వెనుక ముందులుగానైనా కాంగ్రెస్‌కు సమస్యలు తప్పవని. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికల తర్వాత 1957లో రెండవ ఎన్నికలు వచ్చే సరికే కాంగ్రెస్ పలు రాష్ట్రాల్లో మెజారిటీని, కేరళలో అధికారాన్ని కోల్పోయింది. అందుకు గల ముఖ్య కారణాల్లో అవినీతి ఒకటి. ఇంకా తర్వాతి అవినీతి చరిత్రలోకి, వ్యతిరేక ఉద్యమాల్లోకి ఇక్కడ వెళ్లనక్కరలేదు గానీ, ఒకటి గుర్తుచేసుకోవాలి. స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని గాంధీజీ అభిప్రాయపడటానికి అవినీతి కూడా ఒక కారణమేమో తెలియదు గానీ, అయి ఉంటే ఆశ్చర్యపడనక్కరలేదు. తను అటువంటి నైతికతలకు ప్రాధాన్యత ఇచ్చేవారు గనుక. యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ ప్రకటించిన ఏడు సామాజిక పాపాలులో కష్టం లేని సంపాదన మొట్టమొదటిది కాగా, సూత్రబద్ధత లేని రాజకీయం ఏడవది కావటం గమనించదగ్గది. ఆయన ఈ ఏడు పాపాలను ప్రకటించింది ఎప్పుడో తెలుసా? 1925లో ! అనగా ఇంచుమించు మనం పైన చెప్పుకొన్నట్టుగా రాజాజీ వ్యాఖ్యలు చేసిన సమయంలోనన్నమాట. ఇటీవలికి వస్తే ఆ పార్టీ కేంద్రంలో 2014లో అధికారం కోల్పోవటానికి ఒక ముఖ్య కారణం అవినీతి కుంభకోణాలు. కాంగ్రెస్ అవినీతి రికార్డ్ గురించి ఇంతకన్నా చెప్పుకోవలసిన అవసరం లేదు. వారి అవినీతి కథలు ఆరంభ దశలోనే ఆ విధంగా ఉండగా, ఆ తర్వాతి దశలు భారతదేశపు వర్తమాన తరాలు చూస్తున్నవే అయినందున ఆ వివరణలు అంతకన్నా అవసరంలేదు. ఇదే సంప్రదాయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ సాగింది. వారిని పంది కొక్కులు అని ఎన్టీఆర్ అభివర్ణించారు. ప్రజామోదంతో అధికారం నుంచి కూలదోశారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణలో రెండుసార్లు చిత్తయ్యి, గతంలో వలె అవినీతి సంపాదనలు లేక పదేండ్లపాటు ఆవురావురంటుండిన వారికి ఇప్పుడు ఒక అవకాశం లభించింది. దానితో గత పదేండ్ల కరువుదీరా ఇప్పుడు విజృంభిస్తున్నారు. తమ వందేండ్ల (1925-2025) సంప్రదాయానికి మెరుగులు దిద్దుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకుల అవినీతి అన్ని స్థాయిల్లో విచ్చలవిడిగా సాగుతున్నదన్నది సర్వసాధారణంగా వినవస్తున్నమాట. అధికార యంత్రాంగం గురించి సరేసరి. మామూలుగానే భూములు, స్థలాలు ఖరీదైనవి కాగా, వాటి ధరలు 2014 నుంచి పెరిగాయి. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో భూముల కబ్జాలు మొదటి స్థానంలో నిలుస్తున్నాయి. వ్యక్తిగతంగా ఆక్రమించటం ప్రభుత్వ భూములను వక్ఫ్ భూములు, పోరంబోకులు, గ్రామకంఠాలు, జలాశయ స్థలాలు, భూదాన భూములు, అసైన్డ్ భూములను ఏదో ఒక పేరిట కాజేయటం జరుగుతున్నట్టు నిత్యం వార్తలు వెలువడుతున్నాయి. పరిశ్రమల కోసమని, సుందరీకరణ అని, గాంధీ సరోవర్ ప్రాజెక్టు అని సాగుతున్న అరాచకానికి హైదరాబాద్ నగరం నుంచి లగచర్ల వంటి గిరిజన గ్రామాల వరకు పేదలు బలికావడం అంతులేకుండా సాగుతున్నది. హైడ్రా అరాచకాలకు కోర్టులను కూడా నిలువరించలేకపోతున్నాయి. అవినీతి ఆదాయాన్నిబాగా తెచ్చిపెట్టే వాటిలో భూములు, స్థలాలది మొదటి స్థానం కాగా, ప్రాజెక్టులు, టెండర్లు, కాంట్రాక్టులు, బిల్లుల చెల్లింపులది రెండవ స్థానం, గనులది మూడవ స్థానం అయినట్టు కనిపిస్తున్నది. ఇందుకు సంబంధించిన ఆరోపణలపై స్పందనలు, విచారణలు ఉండవు. అడిగేవారు లేరు. ప్రజలకు తమ నిత్య జీవిత సమస్యలతో సంఘర్షించేందుకే సరిపోతున్నది. అవినీతి ప్రభావాలకు గురవుతున్నా చేయగలిగిందేమిటో వారికి బోధపడని స్థితి. కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వానికి ఇక్కడి అధికారం వల్ల లభించే ఫలాలను అనుభవిస్తూ, తమ అధికార రాహిత్యంలో దిక్కుతోచక కొట్టుమిట్టాడటం మినహా మరొక స్పృహ ఉన్నట్టే తోచదు. ఆ విధంగా రాష్ట్ర కాంగ్రెస్‌ది గత రెండేండ్లుగా ఆట విడుపుగా మారింది. ఢిల్లీ నాయకత్వపు నిస్సహాయత, బలహీనతలు వీరికి పూర్తిగా కలిసివస్తున్నాయి. ఆ పరిస్థితి రాగల మూడేండ్ల కాలంలోనూ మారగల అవకాశాలు కనిపించడంలేదు. అవినీతి ఆదాయాన్నిబాగా తెచ్చిపెట్టే వాటిలో భూములు, స్థలాలది మొదటి స్థానం కాగా, ప్రాజెక్టులు, టెండర్లు, కాంట్రాక్టులు, బిల్లుల చెల్లింపులది రెండవ స్థానం, గనులది మూడవ స్థానం అయినట్టు కనిపిస్తున్నది. స్పందనలు, విచారణలు ఉండవు. ఏది ఎట్లా జరిగినా ఈ ఐదేండ్లపాటు మాత్రం గత పదేండ్ల కరువుదీరా దోచటమనే తీర్మానం జరిగిపోయినట్టున్నది.కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వానికి ఇక్కడి అధికారం వల్ల లభించే ఫలాలను అనుభవిస్తూ, తమ అధికార రాహిత్యంలో దిక్కుతోచక కొట్టుమిట్టాడటం మినహా మరొక స్పృహ ఉన్నట్టే తోచదు.

## ఒక్క మాట.. వేల గొంతుల ఓదార్పు



**పల్లె వెలుగు మార్చి 3**

నాయకుడంటే పదవిని అడ్డుపెట్టుకుని పది రాళ్లు వెనుకేసుకునేవాడు కాదు. తనను నమ్మిన ప్రజల కోసం ఎంతకైనా వెనుకాడకుండా, వెన్ను చూపకుండా.. 'మీకు నేనున్నాను, మేమందరం ఉన్నాము.మీ కష్టాలు మావి' అంటూ.. బాధితుల్లో భరోసా నింపేవాడు నాయకుడవుతాడు. అలాంటివారే ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారు. నాయకుడంటే పదవిని అడ్డుపెట్టుకుని పది రాళ్లు వెనుకేసుకునేవాడు కాదుఽ తనను నమ్మిన ప్రజల కోసం ఎంతకైనా వెనుకాడకుండా, వెన్ను చూపకుండా..'మీకు నేనున్నాను, మేమందరం ఉన్నాము మీ కష్టాలు మావి..' అంటూఽ బాధితుల్లో భరోసా నింపేవాడు నాయకుడవుతాడు. అలాంటివారే ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారు. ఇందిరమ్మ పాలన తెస్తామంటూ గొప్పలు చెప్పుకొనే ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లా నడి మధ్యన, కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే సర్కార్ బుల్డోజర్లు నిరుపేదల గుడిసెలను కూల్చాయి. బడుగు జీవుల బతుకులను ఛిద్రం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతిని ఎండగట్టేందుకు ఖమ్మంలోని బాధితుల వద్దకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన యావత్తు తెలంగాణ సమాజాన్ని కదిలించిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో గుడిసెలు కూలిపోయి, తినడానికి తిండిలేక, నిత్యావసర వస్తువులు లేక, సొంత రాష్ట్రంలో పరాయి వాళ్లుగా, దొంగలుగా, దోపిడీ దారులుగా, సంఘ విద్రోహులుగా, ప్రభుత్వ భూముల కబ్జా కోరులుగా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గుండెల్లో గునపం దించేలా యువనేత కేటీఆర్ చేసిన పర్యటన సాగింది. ఈ పర్యటనకు బాధితులే కాదు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతోపాటు యువనేతతో కలిసి అడుగులో అడుగేసి బాధితుల పక్షాన నిలబడ్డారు. బాధితుల ఇండ్లన్నీ కూలిపోయి, బుల్డోజర్ల దెబ్బకు యుద్ధభూమిలా మారిన ప్రాంతానికి వెళ్లిన కేటీఆర్‌ను చూసి బాధితులంతా ఆత్మీయంగా కౌగిలించుకుని, కన్నీటి పర్యంతమవుతూ తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఖమ్మం భూదాన్ భూముల్లో ఇండ్లు కోల్పోయిన బాధితుల కష్టాలు కండ్లారా చూసిన తర్వాత వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వం అసలు రూపంఽ మీకు మేమున్నాము.. మీరు ఎక్కడైతే ఇండ్లు కోల్పోయారో అక్కడే ఇండ్లు నిర్మించుకుని గృహప్రవేశాలు చేసేలా మీకు అండగా ఉంటాం.. అవసరమైతే న్యాయస్థానంలో న్యాయపోరాటానికి మీకు తోడుగా ఉంటాం.. అంతేకాదు.. కోర్టు ఖర్చులన్నీ మేమే భరిస్తాం.. మీరు మాత్రం ఇక్కడున్న ముగ్గురు మంత్రుల దొంగ మాటలు, మాయ మాటలు నమ్మొద్దు.. చివరి వరకు మీతో మేముంటాం..' అని వందల మంది కరతాళ ధ్వనుల నడుమ కేటీఆర్ ఇచ్చిన భరోసా బాధితుల కన్నీటి చుక్కలను తుడిచేసిందిఽ వేలగొంతుల భరోసానుకల్పించింది. కర్కశ కాంగ్రెస్ సర్కార్ మూడు రోజులుగా పేదల ఇండ్లు కూల్చివేయడంతో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడిన నిరుపేదల గొంతులు కదిలాయి. వారి స్వరం రెట్టింపు అయింది. 'అన్నా మాకు ఇలాంటి భరోసా ఇంతవరకూ ఎవరూ ఇవ్వలేదన్నాఽ' అంటూ కేటీఆర్‌ను ఆలింగనం చేసుకుని ఆయనలో వారి భవిష్యత్తును చూసుకున్నారు. పదిహేనేండ్లుగా కూలి పనులు చేసుకుంటూ ఖమ్మంలో కిరాయిలు కట్టలేక.. అయిన కాడికి అప్పులు చేసి ఇండ్లు నిర్మాణం చేసుకున్నారు. కరెంటు, నీళ్ల సౌకర్యం లేకపోయినా.. బతుకు జీవుడా అంటూ పిల్లలను పోషించుకుంటూ వెళ్లదీస్తున్నారు. అలాంటి నిరుపేదల జీవితాలపై బుల్డోజర్లు దింపిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నటికీ చెరిగిపోని తప్పును చేసింది. సరిగ్గా ఐదు రోజుల కిందట అక్కడ నివాసం ఉంటున్న పేదలకు ఇంకా తెల్లవారక ముందే ఆ కాలనీలో కుటుంబాలన్నీ గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఉన్నట్టుండి రాకాసి యంత్రాల్లాంటి బుల్డోజర్ల శబ్దం.. వందలాది మంది పోలీసుల బూట్ల చప్పుళ్లతో ఆ ప్రాంతం దద్దరిల్లిందది. ఇండ్లలోని వాళ్లంతా ఉలిక్కిపడి లేచారు. ఒక్కసారిగా బయటకు పరుగెత్తి ఏం జరుగుతున్నదో తెలియక అయోమయానికి గురయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల సూచన మేరకు ఆ బుల్డోజర్లు క్షణాల్లోనే పేదల ఇండ్లన్నీ కూల్చివేసి వారి బతుకులు రోడ్డున పడేశాయి. 12 ఏండ్లుగా భూదాన్ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేదల నివాసాలను గంటల వ్యవధిలోనే నేలమట్టం చేశాయి. సుమారు 700 ఇండ్లను కూల్చడంతో నీడ కోల్పోయిన బాధిత ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. నిరుపేదలు గుండెలు బాదుకుంటూ కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నా.. వారి ఆర్తనాదాలు చెవికెక్కని అధికారులు కూల్చివేతలను ఆపకుండా దమనకాండను కొనసాగించారు. ఆ రాకాసి యంత్రాల భీకర శబ్దాల నడుమ పూట గడవని పేదల గుండెలోతుల్లోంచి పెకిలివస్తున్న ఆర్తనాదాలు ఈ రాక్షస ప్రభుత్వానికి అరణ్య ఘోషగా మారాయి. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ పేదల వద్దకు వచ్చిన కేటీఆర్ నిజంగా బాధితుల్లోనే కాదు, అక్కడున్న వేలాది మంది మనసులు గెలుచుకున్నారు. అప్పటి వరకూ కనీసం తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో, ఎలా చెప్పుకోవాలో తెలియక వారి వద్దకు కనీసం వారి బంధువులను సైతం వెళ్లనీయకుండా దుర్మార్గంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వానికి కేటీఆర్ పర్యటన చెంపపెట్టులా మారింది. ఖమ్మం భూదాన భూముల బాధితుల గురించి మాట్లాడటానికి కూడా ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు ఇష్టపడలేదు. కానీ కేటీఆర్ పర్యటిస్తుండగానే హుటాహుటిన హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టారు. ఖమ్మంలో బాధితులను, బాధితులకు భరోసాగా నిలుస్తున్న వాళ్లను హేళన చేస్తూ మాట్లాడారు. కనీస మానవత్వం లేకుండా బాధితులనే కించపరిచారు. మీడియా ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. ఖమ్మంలో గుడిసెలు కోల్పోయిన బాధితుల ఆక్రందనను, ప్రభుత్వ దమననీతిని బయటి ప్రపంచానికి తెలిసేలా చేసిన కేటీఆర్ పర్యటనలో ఆయన వేసిన ప్రతి అడుగూ కొన్ని వేల అడుగులను కలుపుకుంటూ ముందుకు కదిలింది. నాయకుడంటే ఇలా ఉండాలని అనిపించింది. బాధితుల ముఖాల్లో ఒక నమ్మకాన్ని నింపింది.

# 'మత్తు' మాఫియాను పార్టీలు బహిష్కరించాలి



ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ డిమాండ్. మాదక ద్రవ్యాలను అరికడదామని తీర్మానం. రాజకీయ పార్టీల్లో ఉన్న గంజాయి మాఫియాను తమ పార్టీల నుంచి బహిష్కరించాలని మంగళవారం జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. గంజాయి సాగు, రవాణా, వాడకంపై దృష్టి పెట్టి రాజకీయాలకు అతీతంగా అసలైన నేరస్తులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, పునరావాస, డీ–అడిక్షన్ సెంటర్లను పెంచడంతోపాటు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించి ఖర్చు చేయాలని, యువతకు ప్రత్యమ్నాయ ఉపాధి చూపాలని, డ్రగ్స్, గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడేవారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతోన్న డ్రగ్స్, గంజాయి మాఫియాను కట్టడి చేసేందుకు ప్రభుత్వం, పౌరులు కృషి చేయాలని, యువత భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చింది. విజయవాడలోని ఎంబివికెలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుందని, ముఖ్యంగా యువత డ్రగ్స్, గంజాయికి బానిసలై తమ జీవితాలను, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో యువతలో నేర ప్రవృత్తి పెరిగిందని, ఇందులో టీనేజ్ యువతే ఎక్కువగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయ సంక్షేమ ఛైర్మన్ బాల కోటయ్య మాట్లాడుతూ.. స్కూల్, కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ ఎక్కడ పడితే అక్కడే విచ్చలవిడిగా చాక్లెట్, బిస్కెట్స్, టాబ్లెట్స్ రూపంలో విక్రయించి తమ లాభాల కోసం యువతను నాశనం చేస్తున్నారన్నారు. ఐద్వా జాతీయ నాయకులు డి రమాదేవి మాట్లాడుతూ.. రెండు నెలల క్రితం నెల్లూరులో గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన పెంచలయ్య అనే యువజన నాయకుడిని అత్యంత దారుణంగా హత్య చేశారన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. మదనపల్లిలో ఏడేళ్ల పాపను ఏ విధంగా చంపేశారో అందరికీ తెలిసిందేనన్నారు. కామ్రేడ్ జిఆర్కె పోలవరపు సాంస్కృతిక వేదిక కన్వీనర్ గోళ్ల నారాయణరావు మట్లాడుతూ.. ఇటీవల కాలంలో మహిళలపై అత్యాచారాలు, పసిపిల్లలపై లైంగిక దాడులు వంటి ఘోర సంఘటనలు పెరుగుతోన్న నేపథ్యంలో డ్రగ్స్ సమస్యను అత్యవసరంగా అరికట్టాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు గుల్మా, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినరు కుమార్, ఐ రాజేష్ (పిడిఎస్‌యు), శ్రీనివాస్ (ఎన్ఎస్‌యుఐ), లంక గోవిందరాజు (ఎఐవైఎఫ్), పద్మ (పిఒడబ్ల్యు), అంద్ర మల్యాద్రి (కెవిపిఎస్), డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము, జర్నలిస్ట్ నాయకులు ఎస్ వెంకట్రావు, పలువురు ప్రజా సంఘాల నేతలు, మేధావులు, ప్రముఖులు రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు శ్రీదేవి తీర్మానం ప్రవేశపెట్టగా, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్న కుమార్ వందన సమర్పణ చేశారు.

## ఆయిల్ నిక్షేపాల కోసమే ఇరాన్‌పై యుద్ధం




విశాఖలో నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు. ఇరాన్‌లో ఉన్న ఆయిల్ నిక్షేపాల కోసమే అమెరికా, ఇజ్రాయిల్ ఏకపక్షంగా దాడులకు తెగబడ్డాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె.వి సత్యనారాయణమూర్తి ఆరోపించారు. ఇరాన్‌పై చేస్తున్న దాడులను అమెరికా, ఇజ్రాయెల్ ఆపాలని డిమాండు చేస్తూ సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మంగళవారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకదేశంపై మరో దేశం దాడి చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనన్నారు. ట్రంప్, నెతన్యాహుల విధానాలే ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ఈ దాడిలో వందలాది మంది చిన్నారులు, విద్యార్థులు, అమాయక పౌరుల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. అయిల్ కోసమే ఇటీవల వెనెజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను అమెరికా కిడ్నాప్ చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఇరాన్‌పై దాడికి తెగబడిందన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో త్రిశూల వ్యూహానికి చావుదెబ్బ

**మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):**

ఢిల్లీ లిక్కర్ కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో సహా 23 మంది నిందితులపై ఆరోపణలు కొట్టివేస్తూ రౌస్ అవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పు దేశాన్ని కుదిపేసింది. మరీ ముఖ్యంగా త్రిశూల వ్యూహంతో ప్రతిపక్షాలపై ఇడి, సిబిఐ, ఐటి లను ఉసిగొల్పుతున్న మోడీ సర్కారుకు షాక్ తగిలింది. తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై మరో విధంగా సెగ తగిలింది. ఎందుకంటే రెండు రాష్ట్రాలలో అప్పుడూ ఇప్పుడూ పాలక పార్టీలలో, కూటములలో వున్న రాజకీయ నేతల గతం, భవితవ్యం ఈ కేసుతో ఎంతగానో ముడిపడి నడిచాయి. అప్పుడూ ఇప్పుడూ అవినీతి కేసులు ఎదుర్కొంటున్న నేతలపైనా ఈ తీర్పు ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న అంచనాలు కూడా వున్నాయి. సిబిఐ ఎలాగూ ఢిల్లీ కోర్టు తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేస్తానని ప్రకటించింది. 2009 నాటి 2జి కేసు ఇంకా ఒక కొలిక్కిరాని పరిస్థితిలో లిక్కర్ స్కామ్ ఇప్పటికిప్పుడు ఏదో తేలిపోతుందన్న అభిప్రాయం ఎవరికీ లేదు. అంటే ఏళ్ల తరబడి సాగే జాబితాలో మరో కేసు చేరుతుందన్నమాట. తీర్పు వచ్చాక అరవింద్ కేజ్రీవాల్ తన నిర్దోషిత్వం నిరూపితమైందని కన్నీటి పర్యంతమవడం చూశాం. ఈ తప్పుడు కేసు మోపి శాసనసభ ఎన్నికల్లో తమను దుష్ప్రచారాలతో ఓడించిన బిజెపి ఇప్పుడు మళ్లీ ఎన్నికలకు సిద్ధమా అని ఆయన సవాలు చేశారు. బిఆర్ఎస్ మాజీ నేత, కెసిఆర్ కుమార్తె కవిత కూడా న్యాయం జరిగిందని చెప్పడం ఒకటైతే మాతృ సంస్థతో కుటుంబంతో ఆమె రాజకీయ వివాదం రకరకాల రూపాల్లో వ్యక్తమవుతున్న స్థితి. 2023 చివర జరిగిన ఎన్నికల్లో తమపై వ్యతిరేక ప్రచారానికి బిజెపి ఈ కేసు కారణమైందని కేజ్రీవాల్ లాగే కెటిఆర్ కూడా అనడాన్ని కవిత తప్పు పట్టడం ఆశ్చర్యమే. ఎందుకంటే బిఆర్ఎస్ కీలక నేతల తప్పిదాలు చాలా వున్నప్పటికీ లిక్కర్ స్కామ్ ప్రభావమే లేదనడం బిజెపి వాదనకు దగ్గరగా వుంటుంది. ఇక ఎ.పి పాలక కూటమి నేతలు ఇంతవరకూ దీనిపై నోరు విప్పిన దాఖలాలు లేవు. వివిధ మీడియాలు కూడా వాటి వాటి తీరును బట్టి స్పందించడం ఊహించిందే. రాష్ట్రాధినేతలతో చెలగాటం. దేశ చరిత్రలో తొలిసారిగా ఒక ముఖ్యమంత్రిని అరెస్టు చేయడంతో నరేంద్రమోడీ ప్రభుత్వ నిరంకుశత్వం పరాకాష్టకు చేరింది. జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, శిబు సొరేన్, మధు కోడా తదితరులు రకరకాల సందర్భాల్లో వివిధ కేసులలో జైలుకు వెళ్లిన మాట నిజమేగానీ వారు పదవులకు రాజీనామా చేసి లేదా కోల్పోయి వెళ్లారు. ఇక్కడ అధికార హోదాలోనే వెళ్లడం ఇదే తొలిసారి. లిక్కర్ స్కాం అనే దర్యాప్తులో వరుసగా అనేకమందిని అరెస్టు చేయడం ఒక ఎత్తయితే ఎన్నికల ప్రకటన జరిగాక రాజ్యాంగ పదవిలో వున్న అది కూడా దేశ రాజధాని ప్రాంతాన్ని పాలిస్తున్న కీలక నేతను వెంటబడి నిర్బంధించడం రాజ్యాంగ విలువలకే ప్రమాదమైంది. దానికి ముందు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను కూడా అలాగే అరెస్టు చేశారు. ఇదే ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ శిసోడియా అప్పటికే జైలులోనే వున్నారు. సిబిఐ, ఇడి లను ఫెడరల్ ఏజన్సీలు (కేంద్ర సంస్థలు) అని సంబోధిస్తుంటారు. వీటికి ఆదాయపు పన్ను శాఖ ఐటిని జోడించి ప్రత్యర్థులపై ప్రయోగించడమే త్రిశూల వ్యూహంగా పేరొందింది. హిందూత్వ త్రిశూల రాజకీయాలకు తోడైంది. లిక్కర్ వ్యవహారంలో ఏం జరిగిందనేదానికీ కేజ్రీవాల్ అరెస్టుకూ ఏ సంబంధం లేదు. ఆప్ అధినేతగా ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ దీనికి బాధ్యత వహించవలసి వుంటుందని సుప్రీం కోర్టులో ఇడి అధికారులు వాదించారు. ఆప్ పార్టీని ఒక కంపెనీగా అభివర్ణించారు. మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ 4లో కంపెనీది బాధ్యత అన్నారు గనక ఆప్ నాయకుడుగా కేజ్రీవాల్ శిక్షార్హుడనేది వారి ఏకైక వాదన. అప్రూవర్లుగా మార్చుకున్న వారు ఇచ్చిన సాక్ష్యాలంటూ కొన్ని చూపించారు. అప్పట్లో వైసిపి ఎంపీగా వుండి తర్వాత టిడిపిలో చేరిన లిక్కర్ వ్యాపారాధినేత మాగుంట శ్రీనివాసరెడ్డి తాను కేజ్రీవాల్‌ను కలుసుకుని లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాను కలుసుకోవడం కోసం లేఖ రాయించుకున్నానని చెప్పినదాన్నే సాక్ష్యంగా చూపారు. వాస్తవానికి ఒక ఎంపీగా ఆయన పదే పదే కలవాలని అడిగిన మీదట ఒక ట్రస్టు ఏర్పాటుపై లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవడానికి లేఖ ఇచ్చి పంపాననీ దానికి దీనికీ ఏ సంబంధం లేదని కేజ్రీవాల్ చెబుతూనే వచ్చారు. విధాన నిర్ణయాల్లో తప్పొప్పులు, వాటి వల్ల లబ్ధిదారులు ఎవరనేది ఒకటైతే ఆ సాకుతో ఏ నిర్దిష్ట ఆధారాలు లేకుండా చెప్పుడు కథనాలతో క్విడ్ ప్రోకో పేరిట ఎలా రాజ్యాంగ పదవిలో వున్నవారిని అరెస్టు చేస్తారని జడ్జి జితేంద్ర సింగ్ గడ్డిపెట్టారు. పైగా ఈ చెప్పేవారు కూడా నిందితులో జరిగినదాంట్లో భాగస్వాములో అయినప్పుడు అసలు ఆ మాటలకు విలువెంతని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో చేసుకునే రాజకీయ ఆరోపణలను న్యాయపరమైన ఆధారాలుగా చూపిస్తే కోర్టులు ఎలా సంతృప్తి చెందుతాయని వ్యాఖ్యానించారు. కవితకు సంబంధించి కూడా అరబిందో కంపెనీ శరశ్చంద్రారెడ్డితో లావాదేవీలు, ఇచ్చి పుచ్చుకోవడాలు బ్యాంకు ఖాతాలలో అధికారికంగా జరిగినప్పుడు దర్యాప్తు చేసి తేల్చిందేమిటని కూడా అడిగారు. అన్నిటినీ మించి సౌత్‌గ్రూప్ (దక్షిణాది బృందం) ఇచ్చిన పత్రం మేరకే లిక్కర్ విధానం తయారైందని ఎలా ఎక్కడ నిరూపించలేదని కూడా ఆక్షేపించారు. ఇలాంటి అనేక కారణాల వల్ల కేసు నిలిచేది కాదని దర్యాప్తు సంస్థలు రాజకీయ సాధనాలు కాకూడదని జడ్జి అన్న మాట చాలా కాలంగా ప్రతిపక్షాలు, న్యాయకోవిదులు హెచ్చరిస్తున్నదే. ఇందుకుగాను దర్యాప్తు అధికారులపై శాఖాపరమైన చర్య తీసుకోవాలని కూడా జడ్జి ఆదేశించారు. చివరగా 'విరోష్' అదేనండీడవిజరు దేవరకొండ, రష్మిక పెళ్లి వేడుకపైనా ఇదే తంతు. అమిత్ షా లాగే సినిమా గ్లామర్ ప్రచారాన్ని ఎప్పుడూ వదులుకోని మోడీ ఠంచనుగా గ్రీటింగ్స్ పంపేశారు. అయితే ఎప్పుడో ఎక్కడో రష్మిక తమ కొడగు (కర్ణాటక) స్థానిక వంటకమైన పంది కూర తనకు చాలా ఇష్టమని చెప్పిందట. ఈ పెళ్లిలో ఆ వంట వుందని సో.మీ (సోషల్ మీడియా) కథనాలు గుప్పించేసింది ముందే! ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం ప్రస్తుత జాతీయ పరిస్థితుల్లో తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత స్టాలిన్ ఒక ప్రత్యేక స్థానమాక్రమిస్తున్నారు. దక్షిణాదిన ద్రవిడ రాజకీయాలతో బిజెపిని సూటిగా ఎదుర్కొంటున్న వామపక్షేతర ముఖ్యమంత్రిగా ఆయననే చెప్పాలి. త్వరలో ఆ రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నది. ఈ సమయంలో ఏకంగా ఇండియా కూటమికే ఆయన నాయకత్వం వహించాలని కొందరు ప్రతిపా దించారు. దీన్ని సున్నితంగా తోసిపుచ్చుతూ స్టాలిన్ తన తండ్రి కరుణానిధి అన్న



మాట గుర్తు చేశారు. 'ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం' అన్నారట. 'నా సత్తా ఏంటో నాకు తెలుసు' అని దాని అర్థం. 1997 యునైటెడ్ ఫ్రంట్ హయాంలో ప్రధాని పదవికి తన పేరు వద్దంటూ కరుణ అన్న మాట అది. అదలా వుంచితే వచ్చే ఎన్నికల్లో తాము ఎన్‌డిఎ తోనే తలపడతామని స్టాలిన్ స్పష్టంగా చెబు తున్నారు. తద్వారా అన్నా డిఎంకె కూడా అటే వుంటుందని ఆయన అంచనా కావచ్చు. ఎన్‌డిఎ కోసం ప్రధాని మోడీ ఇకపైన ఎన్ని సార్లు వస్తే అంత మంచిదని ఆయనను చూసినప్పుడల్లా కేంద్రం రాష్ట్రానికి చేసిన అన్యాయం ప్రజలకు గుర్తు వస్తుందని చమత్కరించారు స్టాలిన్. అన్నట్టు ఈ లోగా జయలలిత నెచ్చెలి శశికళ స్వంత పార్టీ పెడతానని ప్రకటించారు. జయకు మరో పాదదాసుడైన మూడు సార్ల మాజీ సిఎం పన్నీరు సెల్వం ఎంచక్కా డిఎంకెలో చేరిపోయారు. ఇవన్నీ స్టాలిన్‌కు ఊపునిచ్చే పరిణామాలే కదా!శుభాశు భాలతో నిమిత్తం లేకుండా ప్రతి చోటా కులమతాలను రెచ్చగొట్టడం ఇప్పుడు దేశంలో తారక మంత్రంగా మారింది. దేశంలోనే అత్యధికంగా మైనార్టీలు వున్నా మత సామరస్యంతో వర్ధిల్లుతున్న కేరళంలో చిచ్చు పెట్టేందుకు 'కేరళ స్టోరీ' తీసినవారు ఇప్పుడు రెండో భాగం సిద్ధం చేశారు. మత మార్పిడి సమస్యను చిలవలు పలువలు చేసి విద్వేషం నింపేందుకు ఉద్దేశించిన ఈ చిత్రంపై పేరులోనే తమ రాష్ట్రాన్ని పేర్కొనడం పట్ల అభ్యంతరం చెబుతూ హైకోర్టులో కేసు దాఖలైంది. న్యాయమూర్తులు అభ్యంతరం చెబుతూ నిలిపేశారు కూడా. పోర్క్, బీఫ్, చికెన్, మటన్‌ల నుంచి విశు ద్ధమైన శాకాహారం దాకా అన్ని కలిపి ఆరగించి ఆనందిస్తున్న ప్రజల మధ్య ఈ మతం గొడవలెందుకుని ప్రకాశ్ రాజ్ ఒక ట్వీట్ చేశారు. వెంటనే దిగిపోయారు 'కేరళ స్టోరీ' దర్శకుడు కామాఖ్య సింగ్. ప్రకాశ్‌రాజ్ గొప్ప నటుడు, మేధావి అనుకునే వాడిననీ, అయితే ఆయన చాలా మామూలు మనిషిని ఇప్పుడు తేలిపోయిందనీ తిట్టిపోశారు. అంతటితో ఆగితే అదో తీరు. 'ఇంతకూ ప్రకాశ్‌రాజ్ ఏం తింటారో మరి? ఈ మాటలు చూస్తే ఆయన ఏమి తినేది తెలియడం లేదా!' అంటూ నోరు పారేసుకున్నారు. మాటలను బట్టి తిండిని చెప్పే దర్శకుడికి సలాం చెప్పాల్సిందే మరి. చివరగా 'విరోష్' అదేనండీడవిజరు దేవరకొండ, రష్మిక పెళ్లి వేడుకపైనా ఇదే తంతు. అమిత్ షా లాగే సినిమా గ్లామర్ ప్రచారాన్ని ఎప్పుడూ వదులుకోని మోడీ ఠంచనుగా గ్రీటింగ్స్ పంపేశారు. అయితే ఎప్పుడో ఎక్కడో రష్మిక తమ కొడగు (కర్ణాటక) స్థానిక వంటకమైన పంది కూర తనకు చాలా ఇష్టమని చెప్పిందట. ఈ పెళ్లిలో ఆ వంట వుందని సో.మీ (సోషల్ మీడియా) కథనాలు ప్రస్తుత స్టాలిన్ ఒక ప్రత్యేక స్థానమాక్రమిస్తున్నారు. దక్షిణాదిన ద్రవిడ రాజకీయాలతో బిజెపిని సూటిగా ఎదుర్కొంటున్న వామపక్షేతర ముఖ్యమంత్రిగా ఆయననే చెప్పాలి.

# ఏఐ ఆధారిత నకిలీ తీర్పులతో కోర్టు నిర్ణయాలా

**మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):**

అసాధారణమైన రీతిలో 'వారు తుపాకీ కాల్చారు ఆ తూటాతో న్యాయ వ్యవస్థ నెత్తురోడుతోంది' అన్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గురువారం నాడు చేసిన వ్యాఖ్యలు తీవ్ర స్థాయిలో కలకలం రేపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సిఇఆర్‌టి) ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత



దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. 'జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం.' అని సిజెఐ అనడం బాగానేవుంది కానీ ఎంతవరకు అది జరుగుతుందో చూడాలి. కన్నంలో దొంగలా దొరికిపోయిన కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణనివ్వడం తప్పించుకునే ప్రయత్నమే! ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం సరైనది. ఇంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన సుప్రీం 'న్యాయ వ్యవస్థను కూలంకషంగా పరిశీలించే హక్కును వినియోగించుకోవడం లేదా చట్టబద్ధమైన విమర్శలు చేసే హక్కును మేం ఈ సుమోటో ప్రొసీడింగ్స్ సందర్భంగా అణచివేయాలనుకోవడం లేదు.' అని చెప్పడం సముచితంగా వుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: PalleveluguneWs9@gmail.com